RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com




# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 269 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com
మంగళవారం 07, ఫిబ్రవరి 2023


## టర్కీకి భారత్ ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

**సహాయక వైద్య సేవల్లో తోడ్పాటు**

**ప్రధాని మోడీ తక్షణ నిర్ణయం**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(ప్రజామంటలు): భారీ భూకంపంతో అతలాకుతలమైన టర్కీలో భారత బృందాలు సహాయక చర్యలు చేపట్టనున్నాయి. ఈ మేరకు ప్రధాని మోడీ టర్కీకి హామీ ఇచ్చారు. తీవ్రంగా దెబ్బతిన్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. తక్షణమే సహాయక, మెడికల్ బృందాలను టర్కీ పంపాలని నిర్ణయించారు. ప్రధానమంత్రి కార్యాలయంలో జరిగిన కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. శిథిలాల్లో

మిగతా... 2లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



# సాగుకు భళా..సంక్షేమ కళ

**2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ.2,90,396 కోట్లు**

**పేదల గూటికి ప్రాధాన్యం- రూ.90వేల లోపు వ్యవసాయ రుణాల మాఫీ**

**దళితబంధు, రైతుబంధు, ఇళ్ళనిర్మాణానికి భారీగా నిధులు**

**స్థానిక సంస్థల ఖాతాల్లోకే పల్లెప్రగతి, పట్టణ ప్రగతి సొమ్ములు**

**నియోజకవర్గాల అభివృద్ధికి ఐదు రెట్ల నిధులు - సొంత రాబడులపై ధీమా?**

నాడు కరువుకాటకాలతో అలమటించిన తెలంగాణ నేడు ప్రభుత్వ అసాధారణ కృషితో సుజల, సుఫల, సస్యశామలంగా అవతరించింది. ఈ పరివర్తనకు సీఎం కేసీఆరే కర్త, కర్మ, క్రియ. నిలువెల్లా రైతు స్వభావాన్ని నింపుకొన్ని కేసీఆర్ పాలనలో రైతుల కళ్లలో దీనత్వం తొలిగి ధీరత్వం తొణికిసలాడుతోంది.

- హరీష్‌రావు



- నీటి పారుదల రంగానికి రూ. 26,885 కోట్లు
- వ్యవసాయ రంగానికి రూ. 26,831 కోట్లు
- రుణమాఫీ పథకానికి రూ. 6,385 కోట్లు..
- రైతుబంధు పథకానికి రూ. 15,075 కోట్లు
- రైతుబీమా పథకానికి రూ. 1589 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ. 12,727 కోట్లు
- హోంశాఖకు రూ. 9,599 కోట్లు
- ఆర్థిక శాఖకు రూ. 49,749 కోట్లు
- విద్యాశాఖకు రూ. 19,093 కోట్లు
- వైద్య రంగానికి రూ. 12,161 కోట్లు
- పరిశ్రమల శాఖకు రూ. 4,037 కోట్లు
- రోడ్లు భవనాల శాఖకు రూ. 2,500 కోట్లు
- కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకానికి రూ. 200 కోట్లు
- ఆసరా పెన్షన్ల కోసం రూ. 12 వేల కోట్లు
- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కోసం రూ. 3,210 కోట్లు
- దళితబంధు కోసం రూ. 17,700 కోట్లు
- బీసీ సంక్షేమం కోసం రూ. 6,229 కోట్లు
- మహిళా, శిశు సంక్షేమం కోసం రూ. 2,131 కోట్లు.
- ఎస్సీ ప్రత్యేక నిధి కోసం రూ. 36,750 కోట్లు
- మైనార్టీ సంక్షేమం కోసం రూ. 2,200 కోట్లు
- గిరిజన సంక్షేమం, ప్రత్యేక ప్రగతి నిధికి రూ. 15,223 కోట్లు
- మైనార్టీ సంక్షేమం కోసం రూ. 2,200 కోట్లు
- ఆయిల్ ఫామ్‌కు రూ. 1000 కోట్లు
- అటవీ శాఖ కోసం రూ. 1,471 కోట్లు
- హరితహారం పథకానికి రూ. 1471 కోట్లు
- పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమానికి రూ. 4,834 కోట్లు
- డబుల్ బెడ్రూం ఇండ్ల పథకానికి రూ. 12,000 కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): తెలంగాణ ఆచరిస్తోందని, దేశం అనుసరిస్తోందన్న స్థాయిలో రాష్ట్రం దూసుక పోతుందని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి తమది పెద్దపీట అని ప్రభుత్వం రుజువు చేసుకుంది. కేంద్రం మోకాలడ్డుతున్నా.. అనేక పథకాలకు నిధులు కేటాయింపుతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పరుగు పెట్టిస్తూ..దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి హరీష్ రావు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంక్షోభ సమయంలోనూ సంక్షేమం ఆగలేదని, అన్ని సామాజిక వర్గాల ఆకాంక్షలకు అనుకూలంగా సమగ్రాభివృద్ధి చేశామన్నారు. తెలంగాణ ఏర్పడేనాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత జిఎస్‌డిపి క్రమేణా పెరుగుతూ వచ్చిందన్నారు. తెలంగాణ అభివృద్ధి మోడల్ గురించి ఊరురూవాడ చర్చ జరుగుతోందన్నారు.2019-20 సంవత్సరానిని జిఎస్‌డిపి వృద్ధి రేటు 13.2 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్టాల్లో తెలంగాణ అత్యధికంగా తలసరి ఆదాయం 11.8 శాతం వృద్ధిరేటును నమోదు చేసిందని హరీష్ రావు ప్రశంసించారు. దేశ జిడిపిలో తెలంగాణ జిడిపి శాతం 4.9 కావడం గర్వకారణమని కొనియాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రధాన రంగాల్లో అనుబంధ రంగాల్లో గణనీయమైన వృద్ధి రేటు కనిపించిందన్నారు. నీటి పారుదల ప్రాజెక్టుల వల్ల వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో మెరుగైన వృద్ధి రేటు కనిపించిందని వివరించారు. అన్ని రంగాల్లో పెట్టుబడులు పెరగడం వల్లనే ఈ వృద్ధి రేటు సాధ్యమైందని, జాతీయ తలసరి ఆదాయం కంటే తెలంగాణ తలసరి ఆదాయం 86 శాతం ఎక్కువగా ఉందని ఆయన తెలియజేశారు. తలసరి ఆదాయం రూ.3,17,155గా అంచనా వేశామన్నారు. 2023-24 అంచనాల ప్రకారం రాష్ట్ర నికర అప్పులు రూ.3,57,059 కోట్లుగా ఉండగా అప్పుల శాతం 23.8 శాతంగా ఉంది. రాష్ట్ర బ్జడెట్ అంచనాలను రూ.2,90,396 కోట్లుగా మదింపు చేశారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,11,685 కోట్లు కాగా, రెవెన్యూ రాబడుల అంచనా రూ.2,16,566 కోట్లుగా మంత్రి తెలిపారు. సొంత పన్నుల ఆదాయం: రూ. 1,31,028 కోట్లు,కేంద్ర పన్నుల్లో



మిగతా... 2లో

## అభివృద్ధికి కేంద్రం అడ్డంకులు..!

- రాష్ట్రం అభివృద్ధికి మోకాలడ్డుతున్న కేంద్రం
- విభజన హామీలన్నీ గాలికి వదిలేశారు
- నిధుల కేటాయింపులో తీరని అన్యాయం
- ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం ఆంక్షలు
- బడ్జెట్ ప్రసంగంలో మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): ఒకవైపు రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంటే.. కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు మీద అడ్డంకులు సృష్టిస్తోందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా పెడుతున్న ఆంక్షలు, తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రాల హక్కులను కాల రాస్తోందని అన్నారు. ఒకవైపు రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంటే.. కేంద్ర ప్రభుత్వం అడుగడుగునాఅడ్డంకులు మీద అడ్డంకులు సృష్టిస్తోందని మంత్రి హరీశ్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా పెడుతున్న ఆంక్షలు, తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధికిలోబడి బడ్జెటేతర రుణాలు సమీకరించిందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మనకున్న ఆర్థిక సామర్థ్యం మేరకు రుణ పరిమితిని రూ.53,970 కోట్లుగా బ్జడెట్‌లో

మిగతా... 2లో

## అసెంబ్లీ బుధవారానికి వాయిదా

- బడ్జెట్ ప్రసంగం అనంతరం వాయిదాపడ్డ సభలు
- గంటా 44 నిముషాలు సాగిన బడ్జెట్ ప్రసంగం




హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): శాసనసభ, శాసన మండలి సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. హరీష్ రావు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం శాసనసభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ నెల 8న బడ్జెట్‌పై చర్చ జరగనుంది. 9,10, 11 తేదీల్లో బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు. 12వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించ నున్నారు. అనంతరం సమావేశాలు వాయిదా పడనున్నాయి. ఈ నెల 3వ తేదీన బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన

మిగతా... 2లో

## మోసపూరిత బడ్జెట్


- ప్రజలను మోసం చేసేలా బడ్జెట్
- రైతురుణమాఫీపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



హైదరాబాద్, ఫిబ్రవరి 6 (ప్రజామంటలు):ప్రజలను మోసం చేసే బడ్జెట్ తీసుకొచ్చారని బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. బడ్జెట్‌లో డాబుసరి తప్ప ప్రయోజకర అంశాలు లేవన్నారు. రైతాంగానికి రుణమాఫీ నాలుగేళ్లు అయినా చేయలేదని తెలిపారు. అత్యధిక ఎగవేత దళారులుగా రైతులపై ముద్ర పడుతుం దన్నారు. రైతు రుణమాఫీపై ఊసే లేదని.. చేస్తారా లేదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌పై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విరుచుకుపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... చెప్పేవి గొప్పలు చేసేవీ శూన్యం అన్నట్టుగా బడ్జెట్ ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులకు వేతనాలు మొదటి తేదీ రాకపోవ డంతో ఈఎంఐలు సమయానికి

మిగతా... 2లో

## ప్రజానాడి






## భూకంప విలయం

- టర్కీసిరియాలను కుదిపేసిన భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 7.8గా నమోదు
- భూకంపంతో 16 వందలు దాటిన మృతుల సంఖ్య
- పదివేలకు చేరవచ్చన్న ఆందోళన
- శిథిలాల కింద చిక్కుకున్న వేలాది మంది
- పేకమేడల్లా కూలిన బహుళ అంతస్థుల భవనాలు

ఇస్తాంబుల్,ఫిబ్రవరి6(ప్రజామంటలు):టర్కీ,సిరియాలను భారీ భూకంపం కుదిపేసింది. ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో సోమవారం తెల్లవారుజామున టర్కీ , సిరియాలలో భారీ భూకంపం సంభవించి పలు నగరాల్లో వందలాది భవనాలు పేకమేడల్లా కుప్పకూలాయి. ఇప్పటి వరకు 1600 మంది మృతిచెందగా.. 4600 మందికి పైగా గాయపడ్డారు. మొదట 90 మంది

మిగతా... 2లో



## కొత్తగా సుప్రీంకోర్టుకు ఐదుగురు న్యాయమూర్తులు

- ఐదుగురితో ప్రమాణం చేయించిన జస్టిస్ వైవి చంద్రచూడ్
- పివి సంజయ్‌కుమార్ నియామకంతో నిజాం కాలేజీ పూర్వ విద్యార్థుల హర్షం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(ప్రజామంటలు): దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులుగా ఐదుగురి జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, రాజస్థాన్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ పంకజ్ మిట్టల్, పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ మిశ్రాలు సుప్రీం జడ్జీలుగా బాధ్యతలు స్వీకరించారు. సుప్రీంకోర్టుకు కొత్తగా నియమితులైన

మిగతా... 2లో

## మాయమాటలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం

- బడ్జెట్‌లో మంత్రి హరీష్ రావు అంకెలగారడి
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ ఎక్కడ..?
- మీడియా సమావేశంలో మండిపడ్డ కాంగ్రెస్ నేత భట్టి



హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): తెలంగాణ బడ్జెట్‌లో మంత్రి హరీష్ రావు అంకెలగారడి, మాయ మాటలు తప్ప ఏమిలేవని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శ్రీధర్ బాబు,జగ్గారెడ్డి, జీవన్ రెడ్డిలతో కలసి ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని భట్టి ఆరోపించారు. ఎన్నికల సమయం వచ్చేసరికి.. హామీల తోనే కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌లో

మిగతా... 2లో

## పార్లమెంట్‌ను కుదిపేస్తున్న అదానీ వ్యవహారం

- వరుసగా మూడోరోజూ విపక్షాల ఆందోళన
- జెపిసి ఏర్పాటుకు విపక్ష సభ్యులు డిమాండ్
- పార్లమెంట్ ఉభయ సభలు నేటికి వాయిదా




న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(ప్రజామంటలు): అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీల అవినీతి, అక్రమాలపై చర్చ జరుపాలంటూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనలతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. అదానీ గ్రూప్‌లో అవకతవకలను వెలికితీయడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ జేపీసీని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. కానీ, లోక్‌సభలో స్పీకర్‌గానీ, రాజ్యసభలో చైర్మన్ గానీ వారి డిమాండ్లను అంగీకరించలేదు. దాంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు.

మిగతా... 2లో

# సాగుకు భళా... సంక్షేమం కళ...

మొదటి పేజీ తరువాయి..

వాటా రూ.21,470 కోట్లు,రుణాలు రూ.46,317 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.22,808 కోట్లు, గ్రాంట్లు అంచనా రూ.41,259 కోట్లుగా అంచనా వేశారు. సొంత జాగా ఉండి ఇల్లు లేని వారికి తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సొంత జాగాలో ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం సంక్షేమానికి కూడా పెద్ద పీట వేసింది. విద్య, వైద్యానికి ఎప్పటిలాగా ప్రధాన్యతనిచ్చింది. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళితబంధు పథకాలకు భారీగా నిధులు కేటాయించింది. పల్లెప్రగతి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించింది. ఒకప్పుడు సంక్షోభంలో కూరుకుని అల్లాడిన తెలంగాణ వ్యవసానికి తిరిగి జవజీవాలను అందించడంలో, నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడే రైతుల్లో తిరిగి



అందించాలని నిర్ణయించింది. దీనికోసం రూ.7,890 కోట్లు కేటాయించినట్టు బ్జడెట్ ప్రసంగంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ వెల్లడించారు. ఇకపోతే సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు ప్రతి నియోజకవర్గంలో 2 వేల మందికి రూ.3 లక్షల చొప్పున సాయం అందిస్తామని ప్రకటించారు. సీఎం కోటాలో 25వేల మందికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. మొత్తంగా 2 లక్షల 63 వేల మందికి 7890 కోట్లు అందించనున్నట్టు పేర్కొన్నారు. ఇక డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం రూ.12వేల కోట్లు కేటాయించారు. ఈసారి బ్జడెట్‌లో కూడా ప్రభుత్వం వ్యవసాయంతో పాటు ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ అసాధారణ కృషితో నేడు సుజల, సుఫల, సస్యశ్యామల తెలంగాణగా అవరించిందని చెప్పారు. 2023-24కుగాను రూ.2,90,396 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. వ్యవసాయ శాఖకు రూ.26,831 కోట్లు కేటాయించారు. ఇందులో రుణమాఫీ పథకానికి రూ.6385 కోట్లు, రైతుబంధుకు రూ.15,075 కోట్లు, రైతు బీమాకు రూ.1,589 కోట్లు, ఆయిల్‌పామ్ సాగుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అప్పటి ప్రభుత్వాలు రూ.7994 కోట్ల నిధులు ఖర్చు చేశాయని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2023 జనవరి నాటికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం రూ.1,91,612 కోట్లు వెచ్చించిందని చెప్పారు. అంటే 20 రెట్లు నిధులు అధికంగా ఖర్చు చేసిందన్నారు. దేశ వ్యవసాయ వృద్ధిరేటు 4 శాతం కాగా, తెలంగాణలో అది 7.4 శాతంగా ఉందని చెప్పారు. 2014-15లో రాష్ట్రంలో మొత్తం పంటసాగు విస్తీర్ణం 131.33 లక్షల ఎకరాలు ఉండగా, ప్రభుత్వం తీసుకున్న వ్యవసాయ అభివృద్ధి చర్యల వల్ల సాగు విస్తీర్ణం 2020-21 నాటికి 215.37 లక్షల ఎకరాలకు చేరిందన్నారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి 3 రెట్లు పెరిగిందని చెప్పారు. 2014-15లో 68.17 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2021-22లో 2కోట్ల 2 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుందన్నారు. 75 ఏండ్ల భారతదేశ చరిత్రలో 65 లక్షల మంది రైతులకు రూ.65 వేల కోట్ల భారీ మొత్తాన్ని పంటపెట్టుబడి సాయంగా అందించిన ఒకే ఒక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుం దన్నారు. రైతుబీమా పథకం రైతుల కుటుంబాలకు ఎనలేని ధీమా అందిస్తున్నదని వెల్లడించారు. ఏ రైతైనా మరణిస్తే.. మరణించిన నాటినుంచి 10 రోజుల్లోగా రూ.5 లక్షల బీమా సొమ్మును ప్రభుత్వం అతని కుటుంబానికి అందజేస్తున్నదని చెప్పారు. ఇప్పటివరకు దాదాపు లక్ష మంది రైతుల కుటుంబాలకు రైతుబంధు ద్వారా రూ.5384 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. రైతు పండిం చిన ప్రతిగింజా ప్రభుత్వమే కొనుగోలుచేస్తున్నదని ప్రకటించారు.

ఆయిల్‌పామ్‌కు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆయిల్‌పామ్ సాగుద్వారా ప్రతి ఎకరానికి రూ.లక్షా 50 వేల వరకు నికర ఆదాయం వస్తుందన్నారు. అందువల్ల రాష్ట్రప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని 20 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు.

# అభివృద్ధికి కేంద్రం అడ్డంకులు..!

మొదటి పేజీ తరువాయి..

పొందుపరిచి సభలో ఆమోదించుకున్నామన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూ.15,033 కోట్లు కోత పెట్టి ఈ పరిమితిని రూ.38,937 కోట్లకు తగ్గించినట్లు చెప్పారు. ఈ నిర్ణయం పూర్తిగా అసంబద్ధమైనదని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం చేసే సిఫారసులను యథాతథంగా అమలుపరిచే సత్సంప్రదాయానికి తిలోదకాలిచ్చింది. పన్నుల వాటాలో తెలంగాణకు 2019-20 సంవత్సరంలో ఇచ్చిన మొత్తానికి తగ్గకుండా రూ.723 కోట్లు స్పెషల్ గ్రాంట్ ఇవ్వాలని, పోషకాహార కార్యక్రమాల కోసం రూ.171 కోట్లు గ్రాంటు ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం చెప్పినప్పటికీ కేంద్రం ఇవ్వకుండా మొండి చేయి చూపింది.



2021-26 సంవత్సరాలకు గానూ 15వ ఆర్థిక సంఘం తెలంగాణ రాష్ట్రానికి రూ.5,374 కోట్లు గ్రాంటుగా ఇవ్వాలని సిఫారసు చేస్తే ఇవి కూడా ఇవ్వకుండా కేంద్రం తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేసింది. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వమూ ఈ విధంగా ఆర్థిక సంఘం సిఫార్సులను బేఖాతరు చేయలేదు' అని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 94(1) ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ కేంద్ర పన్నుల్లో రాయితీలు ప్రకటించి తద్వారా ఆర్థిక, పారిశ్రామిక, అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం నామమాత్రపు రాయితీలతో ఉభయ రాష్ట్రాల ప్రయోజనాలనూ దెబ్బతీసిందని మండిపడ్డారు. 'విభజన చట్టంలోని సెక్షన్ 94(2) ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం కేంద్రం నిధులు కేటాయించాలి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.450 కోట్లు చొప్పున తెలంగాణకు ఇవ్వాల్సి ఉండగా.. మూడు సంవత్సరాలకు గానూ రూ.1,350 కోట్లు ఇవ్వనేలేదు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి రూ.19,205 కోట్లు, మిషన్ కాకతీయ పథకానికి రూ.5,000 కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కానీ కేంద్ర సర్కారు ఒక్కపైసా కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీని స్థాపించాలని పునర్వ్యవస్థీకరణ చట్టం స్పష్టంగా పేర్కొంది. ఎనిమిదిన్నరేండ్లయినా ఈ హామీలు నెరవేరలేదు. పైగా మంజూరైన ఐటీఐఆర్ ప్రాజెక్టును రాష్ట్రానికి రాకుండా చేసింది. నదీజలాల చట్టం సెక్షన్ 3ను అనుసరించి నూతన రాష్ట్రమైన తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటాను నిర్ణయించాలని బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం సూచించాల్సి ఉంది. కానీ కేంద్రం చేస్తున్న అకారణమైన కాలయాపన వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగు తోంది. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిపై తలపెట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి వంటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆటంకం కలుగుతోంది. ట్రిబ్యునల్ తీర్పుల పేరిట దశాబ్దాల తరబడి జరుగుతున్న అర్థం పర్థం లేని కాలయాపనను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా నిరసిస్తోందని మంత్రి పేర్కొన్నారు. 2022 ఆగస్టులో కేంద్ర విద్యుత్ శాఖ బకాయిల చెల్లింపు పేరిట ఇచ్చిన ఉత్తర్వులు తెలంగాణ పట్ల కేంద్రం ప్రదర్శిస్తోన్న వివక్షకు మరో నిదర్శనం. విద్యుత్తు సరఫరాకు సంబంధించి రూ.3,441.78 కోట్లను అసలు కింద, రూ.3,315.14 కోట్లను వడ్డీ కింద లెక్క వేసి మొత్తంగా రూ.6,756.92 కోట్లను తెలంగాణ డిస్కంలు ఏపీజెన్‌కోకు 30 రోజుల్లోగా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర విద్యుత్తు శాఖ ఆదేశాలిచ్చింది. విద్యుత్తు వినియోగానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ నుంచి మన రాష్ట్రానికి రావాల్సిన రూ.17,828 కోట్ల బకాయిలు ఇప్పించాలని కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదు. చివరకు కోర్టును ఆశ్రయించడం తప్ప తెలంగాణకు మరో మార్గం లేకపోయిందన్నారు. 2014-15 రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కేంద్ర పథకాల కింద ఇవ్వాల్సిన రూ.495 కోట్లను కేంద్ర మంత్రిత్వ శాఖలు బాధ్యతా రాహిత్యంగా ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేశాయి. ఉద్దేశపూర్వకంగానో లేక పొరపాటునో జరిగిన ఈ అన్యాయాన్ని సవరించమని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులను కేంద్రం పెడచెవిన పెడుతోంది. ఆంధ్రప్రదేశ్ ఖాతాలో వేసిన నిధులను తెలంగాణకు తిరిగి సర్దుబాటు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. సాక్షాత్తు పార్లమెంట్ ఆమోదించిన పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం పూర్తిగా అప్రజాస్వామికం. కేంద్రం సహకారం లేకపోయినా.. గత ఎనిమిదిన్నరేండ్లలో తెలంగాణ రాష్ట్రం సాధించిన గణనీయమైన ప్రగతి వివరాలను సంక్షిప్తంగా సభ ముందుంచుతున్నా' అని మంత్రి తన ప్రసంగంలో వెల్లడించారు. విద్యుత్ బకాయిల విషయంలో తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్ష కొనసాగుతున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన రూ.17,828 కోట్ల బకాయిలు ఇప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు కోరినప్పటికీ స్పందించలేదన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలు బాధ్యతా రాహిత్యంగా ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేశాయని విమర్శించారు. ఈ అన్యాయాన్ని సవరించా లని ప్రభుత్వం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్ర పెడచెవిన పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విధంగా కేంద్ర సహకారం లేకపోయినా గత ఎనిమిదిన్నరేండ్లలో తెలంగాణ గణనీయమైన ప్రగతి సాధించాన్నారు.

# భూకంప విలయం

మొదటి పేజీ తరువాయి..

మరణించినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. శిథిలాల కింద అధిక శాతం మంది చిక్కుకుపోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. స్థానిక కాలమానం ప్రకారం ఈరోజు తెల్లవారుజామున 4.17 గంటలకు ఈ భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 7.8గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. టర్కీలోని గాజియాన్ తెప్ ప్రాంతానికి 33 కిలోమీటర్ల దూరంలో 18 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భూకంపం సంభవించిన పావుగంట తర్వాత 6.7 తీవ్రతతో మరోసారి శక్తిమంతమైన ప్రకంపనలు చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయా

రన్నారు. మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశమున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. టర్కీలోని మలట్యా, ఉర్ఫా, ఒస్మానియో, దియర్‌బకీర్ ప్రాంతాల్లో భూకంప ప్రభావం అధికంగా ఉంది. సిరియాలో అలెప్పో, హమా, లటాకియాలో అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. 200 మందికి పైగా గాయపడినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టర్కీలోని దియర్‌బకీర్ ప్రాంతంలో ఓ భవనం పేకమేడలా కుప్పకూలిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక హతయ్ ప్రాంతంలో భూకంప తీవ్రతకు సహజవాయువు గ్యాస్ పైప్‌లైను పేలి భారీగా మంటలు చెలరేగాయి. టర్కీలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. 2020 జనవరిలో ఇలాజిగ్ ప్రాంతంలో 6.8 తీవ్రతతో భూకంపం సంభవించి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అదే ఏడాది అక్టోబరులో 7.0 తీవ్రతతో సంభవించిన భూకంప విలయంలో 114 మంది మృత్యువాతపడ్డారు. ఇక, 1999లో టర్కీ చరిత్రలో అత్యంత భీకర ప్రకృతి బీభత్సాన్ని చవిచూసింది. ఆ ఏడాది 7.4తీవ్రతతో భూకంపం సంభించి 17వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క ఇస్తాంబుల్‌లోనే 1000 మంది మరణించారు. టర్కీని భారీ భూకంపం కుదిపేసింది. దక్షిణ టర్కీలోని గజియాన్‌టెప్ సమీపంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.8గా నమోదైంది. పలు భవనాలు కుప్పకూలడంతో సుమారు 50 మంది మరణించినట్టు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. విధ్వంస తీవ్రత ఆధారంగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. నరుద్గీకి 23 కిలోమీటర్ల దూరంలో, భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించినట్టు యూజి జియాలాజికల్ సర్వే తెలిపింది.







భూకంప తీవ్రతకు పలు ప్రాంతాల్లో భవనాలు, అపార్ట్‌మెంట్లు కూలిపోయాయని, భారీ ఆస్తినష్టం జరిగినట్టు వార్తలు వెలువడ్డాయి. ప్రజలు హాహాకారాలు చేస్తూ రోడ్లపైకి పరుగులు తీశారు. భారీ భూకంపం తర్వాత హైఅలర్ట్ ప్రకటించినట్టు టర్కీ అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. సిప్రస్, టర్కీ, గ్రీస్, జోర్డాన్, లెబనాన్, సిరియా, యూకే, ఐరాక్, జార్జియాలోనూ భూకంపం సంభవించింది. ఉత్తర నగరం అలెప్పో, సెంట్రల్ సిటీ హమాలో కొన్ని భవనాలు కుప్పకూలినట్లు సిరియా ప్రభుత్వ మీడియా పేర్కొంది. ప్రాణనష్టంపై ఎలాంటి సమాచారం లేదు. బీరూట్, దమాస్కస్‌లలో అపార్ట్‌మెంట్లు, భవనాలు కంపించడంతో స్థానిక ప్రజలు భయంతో వీధుల్లోకి పరుగులు తీశారు. మృతుల వివరాలు వెంటనే తెలియలేదు. టర్కీలో గత మూడేళ్లలో 18 మంది భూకంపాల కారణంగా మరణించినట్టు గణాంకాలు చెబుతున్నాయి.

ఈశాన్య టర్కీలో 1999లో సంభవించిన భారీ భూకంపంలో 17,000 మందికి పైగా మరణించారు. టర్కీలోని 10 నగరాలపై భూకంప ప్రభావం ఉన్నట్టు టర్నీ దేశీయాంగ మంత్రి సులేమాన్ సోయిల్ తెలిపారు. గజియాన్‌టెప్, కహ్రమాన్‌మరస్, హటాయ్, ఒస్మానియె, అడియమన్, మలట్య, అడన, కిలిస్ తదితర సిటీలపై ఈ ప్రబావం ఎక్కువగా ఉందన్నారు. గజియాన్‌టెప్‌లోని షాపింగ్ మాల్ కుప్పకూలినట్టు బీబీసీ టర్కీ కరస్పాండెంట్ తెలిపారు. తాను ఉంటున్న భవనం సుమారు 45 నిమిషాలు కుదుపులకు గురైందని బీబీసీ ప్రొడ్యూసర్ రుష్ది అబ్దాలాఫ్ తెలిపారు. భూకంపం తీవ్రత 7.4గా టర్కీ భూకంప నమోదు నిపుణులు అంచనా వేశారు.టర్కీ, సిరియా ఆసుపత్రుల్లో ఎటు చూసినా భూకంప బాధితులే కనపడుతున్నారు.

గాయపడ్డవారిలో చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. మరణాల సంఖ్య క్షణక్షణానికీ పెరుగుతోంది. ఆసుపత్రులు మరుభూములను తలపిస్తున్నాయి.

# టర్కీకి భారత్ ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

మొదటి పేజీ తరువాయి..

చిక్కుకున్న వారిని వెలికి తీయడంతో పాటు సహాయక చర్యలు చేపట్టడానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను టర్కీ పంపిస్తున్నారు. అలాగే క్షతగాత్రులకు వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని కూడా టర్కీ పంపిస్తున్నారు. గాయపడిన వారికి అవసరమైన ఔషధాలు, ఇతర సహాయక సామాగ్రి కూడా ఈ బృందాలు భారత్ నుంచి తీసుకెళ్తున్నాయి. ఒక్కో ఎన్డీఆర్ఎఫ్ బృందంలో కనీసం వందమంది సిబ్బంది ఉంటారని వీరు టర్కీ ప్రభుత్వంతో కలిసి సహాయక చర్యల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. డాగ్ స్క్వాడ్ కూడా ఎన్‌డీఆర్ఎఫ్ టీమ్‌తో వెళ్తోంది. మెడికల్ బృందాల్లో శిక్షణ పొందిన డాక్టర్లు, పారామెడి కల్ సిబ్బంది ఉన్నారు. ఔషధాలు, ఇతర సహాయ సామాగ్రి కూడా తీసుకెళ్తున్నారు. టర్కీ ప్రభుత్వంతో పాటు అంకారాలోని భారత ఎంబసీతో పాటు ఇస్తాంబుల్‌లోని కాన్సులేట్ జనరల్ కార్యాలయంతో భారత బృందాలు సమన్వయం చేసుకుంటాయి.

# షర్మిలకు మెడికల్ కిట్

## జాగ్రత్తగా ఉండాలంటూ బిఆర్ఎస్ హెచ్చరిక

**కరీంనగర్,ఫిబ్రవరి6(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్‌కు షూను బహుకరిస్తానన్న వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిలకు కరీంనగర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతల దాడి చేసే అవకాశమున్నందున మెడికల్ కిట్‌ను దగ్గర పెట్టుకోవాలని సూచించారు.

షర్మిలకు మెడికల్ కిట్‌ను బహుమతిగా పంపిన ఆయన.. పాదయాత్రకు బయలుదేరే ముందు దాన్ని వెంట తీసుకెళ్లాలని కోరారు.



తెలంగాణకు వైఎస్ పచ్చి వ్యతిరేకన్న రామకృష్ణ.. ఆయన బిడడ్డైన షర్మిలకు తెలంగాణలో మాట్లాడే అర్హత లేదన్నారు. తెలంగాణ గడ్డతో ఆమెకు ఎలాంటి సంబంధం లేదన్నారు. షర్మిలకు చిత్తశుద్ధి ఉంటే ఏపీలో పాదయాత్ర చేసుకోవాలన్నారు.

# అసెంబ్లీ బుధవారానికి వాయిదా

మొదటి పేజీ తరువాయి..

సంగతి తెలిసిందే. అలాగే మండలి కూడా వాయిదా పడింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి హరీశ్‌రావు శాసన సభలో ప్రవేశపెట్టారు. హరీశ్‌రావు బడ్జెట్ ప్రసంగం 1 గంట 44 నిమిషాల పాటు కొనసాగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎనిమి దిన్నరేండ్ల స్వల్పకాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకున్నది. ప్రజాసంక్షేమంలోనూ అభివృద్ధిలోనూ యావత్ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అని చెప్పుకునే స్థాయికి చేరుకున్నది. ఇది రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం. మానవీయమైన దృక్పథం, నిర్మాణాత్మకమైన ఆలోచన, దార్శనికమైన ప్రణాళికా రచన, పారదర్శకమైన పరిపాలన వీటన్నిటి మేలు కలయిక అయిన తెలంగాణ మోడల్ నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు పొందుతున్నదని తెలుపుతూ హరీశ్‌రావు తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. రానున్న రోజుల్లోనూ జాతి నిర్మాణంలో తెలంగాణ మరింత ఉజ్వల పాత్రను నిర్వహించే విధంగా పురోగమిస్తుంది.. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, అగ్రవర్ణ పేదలు అందరి జీవితాల్లో సంపూర్ణమైన వికాసాన్ని సాధించేంత వరకు విశ్రాంతి, విరామం ఎరుగక పరిశ్రమిస్తూనే ఉందాం.. ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉందాం. ఇందుకోసం రాజీలేని మార్గాన్ని అనుసరిస్తామని, ఈ మహా సంకల్పా నికి సంపూర్ణమైన అండదండలు అందించాలని తెలంగాణ ప్రజానీకాన్ని సవినయంగా కోరుతున్నాను అని మంత్రి హరీశ్‌రావు తన బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు. చివరగా జై తెలంగాణ.. జై హింద్ అని నినదించారు.

# మోసపూరిత బడ్జెట్

మొదటి పేజీ తరువాయి..

చెల్లించలేకపోతున్నారన్నారు. మధ్యాహ్నం భోజనం వండే వారికి వెయ్యి రూపా యలు ఇస్తున్నారని.. అవి కూడా రెండేళ్ళకు ఓ సారి ఇస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కిట్ కు ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదన్నారు. అంగన్ వాడీలకు డబ్బు సరిగా ఇవ్వకపోవడంతో ముక్కిపోయిన ఆహారం అందుతోందని బీజేపీ ఎమ్మెల్యే తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. గురుకులలో సరైన వసతులు లేవని.. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మన ఊరు మన బడి కేవలం చెప్పడానికే రంగురంగులుగా కనిపిస్తుందని వ్యాఖ్యలు చేశారు. ఈహెచ్ఎస్ పేరుతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స ఇవ్వలేమంటున్నారని... ఆసుపత్రిలలో మందులు కూడా అందడం లేదన్నారు. విద్యావాలంటరీలకు... విదేశీ విద్యకు వెళ్లే వారికి సరైన సమయానికి డబ్బు రావడం లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఏ శాఖలోనూ సమయానికి బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్నారని ఈటల రాజేందర్ అన్నారు.

## మాయమాటలతో ప్రజలను

# మోసం చేసే ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి..

బలహీన వర్గాలకు ఒరిగిందేమీ లేదన్న భట్టి.. 8 ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రుణమాఫీ ఎక్కడ అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సందర్భం వచ్చిన ప్రతిసారి అధికార పార్టీ నేతలు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతున్నారని, కానీ, 5 గంటలు కూడా కరెంట్ రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో లిక్కర్ ఆదాయం ఒక్కటే భారీగా కనిపిస్తోందని.. నిరుద్యోగ భృతి, గిరిజన బంధు ఏమైనాయని భట్టి నిలదీశారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఎక్కడ అని ప్రశ్నించారు. కృష్ణా జలాలకు సంబంధించి ప్రాజెక్టుల మాటే లేదని.. ఎవరో అధికారులు రాసిస్తే దాన్ని హరీష్ రావు చదివారని భట్టి ధ్వజమెత్తారు. విద్యార్థులను గాలికి వదిలేశారన్నారు. ఇక రుణమాఫీ నిధులు ఏమయ్యాయని ప్రభుత్వం పై భట్టి ప్రశ్నల వర్షం కురిపించారు.

## పార్లమెంట్‌ను కుదిపేస్తున్న

# అదానీ వ్యవహారం

మొదటి పేజీ తరువాయి..

లోక్‌సభలో స్పీకర్ పోడియంలోకి, రాజ్యసభలో వెల్‌లోకి దూసుకెళ్లి ఎంపీలు ఆందోళనకు దిగారు. ఇలా పోడియంలోకి దూసుకొచ్చి ఆందోళన చేయడం భారతీయ సాంప్రదాయం కాదని స్పీకర్ ఓంబిర్లా వారించినా సభ్యులు వినిపించు కోలేదు. అటు రాజ్యసభ కూడా విపక్ష సభ్యుల నినాదాలదో మార్మోగింది. ఈ క్రమంలో పార్లమెంటు ఉభయసభలు మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదాపడ్డాయి. వాయిదా అనంతరం సభలు ప్రారంభమైనప్పటికీ అదే పరిస్థితి కొనసాగింది. లోక్‌సభలో, రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీల నినాదాల జోరు కొనసాగింది. రాజ్యసభలో ఎవరి స్థానాల్లోకి వాళ్లు వెళ్లాలంటూ చైర్మన్ ధన్‌కడ్ చేసిన విజ్ఞప్తిని ఎవరూ లెక్కచేయలేదు. దాంతో ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. వరుసగా మూడ్రోజులు పార్లమెంట్ ఎలాంటి కార్యకలాపాలు లేకుండానే ఆదానీ వ్యవహారంపై అట్టుడికింది.

# కొత్తగా సుప్రీంకోర్టుకు ఐదుగురు న్యాయమూర్తులు

మొదటి పేజీ తరువాయి..

ఐదుగురు న్యాయమూర్తులతో భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సోమవారంనాడు ప్రమాణ స్వీకారం చేయించారు. సుప్రీంకోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తులు పంకజ్ మిథల్, సంజయ్ కరోల్, పీవీ సంజయ్ కుమార్, ఎ.అమానుల్లా, మనోజ్ మిశ్రాలు ప్రమాణస్వీకారం చేశారు. దీంతో సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 32కు చేరుకుంది. హైకోర్టు జడ్జిల నుంచి సుప్రీంకోర్టు జడ్జీలుగా పదోన్నతి కల్పించేందుకు ఐదుగురు పేర్లను 2022 డిసెంబర్ 13న సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. జడ్జీల నియామకం విషయంలో కేంద్రం, సుప్రీంకోర్టు కొలీజియం మధ్య పొరపొచ్చాలు రావడంతో ఈ నియామకాల విషయంలో జాప్యం చోటుచేసుకుంది. కేంద్రం చేస్తున్న జాప్యంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఎట్టకేలకు ఫిబ్రవరి 4న ఐదుగురు కొత్త జడ్జీల నియామకాలను కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. జస్టిస్ పంకజ్ మిథల్ రాజస్థాన్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉంటూ పదోన్నతి పొందగా, జస్టిస్ కరోల్ పాట్నా హైకోర్టు నుంచి, జస్టిస్ కుమార్ మణిపూర్ హైకోర్టు నుంచి, జస్టిస్ అమానుల్లా పాట్నా హైకోర్టు నుంచి, జస్టిస్ మిశ్రా అలహాబాద్ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందారు. అత్యున్నత న్యాయవ్యవస్థలో (సుప్రీంకోర్టు) కొలీజియం తరహా నియామకాలపై కేంద్రం, సుప్రీంకోర్టు మధ్య ఇటీవల బహిరంగంగానే అభిప్రాయ భేదాలు తలెత్తాయి. కొలీజియం స్థానే నేషనల్ జ్యుడిషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (ఎన్‌జేఏసీ) చట్టం ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల నియామకం జరపాలని కేంద్రం కిరణ్ రిజిజు వాదనగా ఉంది. ఎన్‌జేఏసీ చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్‌కర్ సైతం ప్రశ్నించారు. ఈ క్రమంలోనే తాము ప్రతిపాదించిన ఐదుగురు జడ్జిల నియామకం ఏమైందని అత్యున్నత న్యాయస్థానం గత వారంలో గట్టిగా కేంద్రాన్ని నిలదీసింది. దీంతో సాధ్యమైనంత త్వరలోనే నియామకాల ప్రకటన ఉంటుందని అటర్నీ జనరల్ కోర్టుకు విన్నవించారు.

అందుకు అనుగుణంగానే కొలీజియం సిఫారసులను కేంద్రం శనివారంనాడు ఆమోదించింది. ఇదిలావుంటే తెలంగాణ నుంచి పివి సంజయ్ కుమార్ సుప్రీం న్యాయమూర్తిగా పదోన్నతి పొందడంపై నిజాం కాలేజీ పూర్వవిద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమర విద్యార్థి అంచెలంచెలుగా సుప్రీం న్యాయమూర్తి కావడం గర్వంగా ఉందని మాజీ విద్యార్థులు కాశీనాథ్, అవ్వారు రఘు, చంద్రశేఖర్, లక్ష్మారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. ఆయన ఉమ్మడి ఏపిలోనూ, తెలంగాణలోను న్యాయమూర్తిగా ఎంతో సేవ చేశారని వీరు ప్రస్తుతించారు.

## రేవంత్ రెడ్డి పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

**గొర్రె మహేందర్**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి నుండి కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్ రేవంత్ రెడ్డి పాదయాత్ర విజయవంతం కావాలని మేడారం గట్టమ్మ దగ్గర మహా పూజలు జరిపించారు. రానున్న కాలంలో రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఇందులో ఎల్కతుర్తి మండల ప్రెసిడెంట్ గొర్రె మహేందర్ వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్, బొల్లె రంజిత్, తాళ్ల సురేష్ జన్ను ప్రశాంత్, మేకల రంజిత్, మంద రామకృష్ణ, గాజుల క్రాంతి కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.







కోహెడ మండలం మైసంపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుక ఘనంగా జరిగింది. యాదవ బంధువులు మైసంపల్లి ఊర్లోని అన్ని దేవతలకు పూజించి ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని వేడుకలు జరిపారు. యాదవ సంఘ పెద్దలు, ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞాన ప్రచారములో ఇందు జ్ఞాన వేదిక సభ్యులు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 05 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో ఆదివారము ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య



ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన గ్రంథాలు ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ఆత్మ జీవాత్మ పరమాత్మ వివరం తెలియజేయడమే త్రైత సిద్ధాంత ముఖ్య ఉద్దేశమని కమిటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తెలిపారు. త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం సమాజంలోని కుల మతాలను రూపుమాపడానికి ప్రజల మధ్య అనుమానాల నివృత్తికి సర్వ మతాలకు దేవుడు ఒక్కడే అన్న భావాన్ని దైవభక్తిని పెంపొందించడానికి దోహద పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కమిటీ సభ్యులు డి. గోపికృష్ణ, వంశీకృష్ణ, రమేష్ చారి, తిరుపతి, కుమారస్వామి, లక్ష్మణ్, సిద్ధార్థ్, జ్యోతి ప్రియాంక, అద్వితీయ, హిమబిందు, ఆశ్రిత, చంద్రవ్వ, దివ్య, అవని, సరిత, శకుంతల, సభ్యులు పాల్గొన్నారు.

## భక్తుల రద్దీతో కిక్కిరిసిన స్కందగిరి టెంపుల్

**ఘనంగా తైపూసం పాల కావడి ఉత్సవాలు**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 06 ( ప్రజామంటలు):** పద్మారావునగర్ స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. తైపూసం ఆది కృత్తిక పాల కావడి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు పాల కావడిలతో





వేకువజాము నుంచే ఆలయాన్ని సందర్శించి, స్వామివార్లకు తమ మొక్కలను తీర్చుకున్నారు. వేల మంది భక్తులతో ఆలయ పరిసరాలు, దారులన్నీ రద్దీతో కిటకిటలాడాయి. వేదపండితులు ఈసందర్భంగా శ్రీసుబ్రహ్మణ్యస్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చన పూజలు నిర్వహించారు. భక్తుల వసతులు, ఏర్పాట్లను ఆలయ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమణి సిబ్బందితో కలసి పర్యవేక్షించారు. ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు క్యాంపు

**కరీంనగర్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సాయిరామ్ నగర్ కాలనీ భాష్యం హై




స్కూల్ లో ప్రారంభించారు. కాలనీ వాసులకు కంటి పరీక్షలు చేసి అద్దాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మి నారాయణ, స్కూల్ కరస్పండెంట్ చీటీ సత్యం రావు, హెల్త్ సూపర్ వైజరు ధనుంజయు, ఎయెనుములు బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** బడా పెట్టుబడిదారీ ప్రయోజనం కోసమే కేంద్ర బడ్జెట్ ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మండల కేంద్రంలో రెండవ రోజు కొనసాగుతున్న.... సిపిఐ శాఖ కార్యదర్శిల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే ఇండ్ల పట్టాలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు కేటాయించాలని వారు బేశరధిగా డిమాండ్ చేశారు. ఎలక్షన్ల పొత్తులపై తాము ఇప్పటివరకు ఆలోచించలేదని అయినా ఎన్నికల పొత్తులు వేరు ప్రజా ఉద్యమాలు వేరని బిజెపిని నిలువరించడంలో భాగంగానే గతంలో టిఆర్ఎస్కు మద్దతు ఇవ్వాల్సి వచ్చిందని బిజెపిపై తమ శాశ్వత అవిశ్రాంత పోరాటం కొనసాగుతుందని ప్రజా సమస్యలపై తమకు రాష్ట్ర ప్రభుత్వం, ఆయన కేంద్ర ప్రభుత్వం అయినా ఒకటే అని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని తెలంగాణకు రావాల్సిన విభజన హామీలను విస్మరించారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి ఏమీ చెప్పలేదని అన్నారు. అలాగే, రైతులు, పేద గ్రామీణ కూలీలు, ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం గురించి కూడా కేంద్రం తీరు సరిగ్గా లేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి.. జమ లెక్కలు. స్పష్టత లేదని అన్నారు. అసంఘటిత కార్మిక వర్గానికి సంక్షేమ పథకాలు.. స్పష్టమైన సమగ్ర చట్టం. కార్మిక వర్గానికి ఈ బడ్జెట్ లో చోటు దక్కలేదని, ఉత్పత్తి చేయడానికి శ్రమ శక్తి చోదకులుగా ఉన్న కార్మిక వర్గానికి ఎలాంటి ఉపయోగం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి భజన పరులకు.. వరాల జల్లుగా ఈ బడ్జెట్ ఉపయోగ పడుతుందని, బడా పారిశ్రామికవేత్తలైన. కేంద్ర ప్రభుత్వ నియమించుకున్న ఏజెంట్లు.. ఆదాని.. అంబానీ. లాంటి బడా పారిశ్రామిక బాబులకు.. మాత్రమే లబ్ధి చేకూర్చేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రజల నడ్డి విరచడానికి వివిధ రకాల పనులు వేయడం... జిఎస్టి లాంటి పనులు.. ప్రజలకు మధ్యతరగతి వర్గాలకు పెనుభారంగా మారాయనీ, అధిక ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరిగిపోవడంపై పరిష్కార మార్గాన్ని చూపలేదని విద్య..వైద్యం.. గృహ. ఉపాధి పై, ఒక స్పష్టత లేదని ఆయన అన్నారు. వాక్చాతుర్యాన్ని మాత్రమే వారు ప్రదర్శించారని, పేదలకోసం ఏమీ ప్రకటించలేదని విమర్శించారు. బడ్జెట్ లబ్ధి.. కేవలం సంపన్న వర్గాలకు. మాత్రమే ఉపయోగపడుతుందని అన్నారు . ద్రవ్యోల్బణంతో పోల్చి చూస్తే.. రూపాయి విలువ పూర్తిగా పడిపోయిందని దేశం



ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆదాయపన్ను పరిమితి తక్కువగా పెంచారని అన్నారు. నిత్యవసర ధరలు, ద్రవ్యోల్బణం పెరగాయని ఆయన గుర్తు చేశారు. ఇది పూర్తిగా పేద బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేక బడ్జెట్ అనీ, అంకెల గారడి చేశారు తప్ప.. ఈ బడ్జెట్ లో పేదలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు... ఈ బడ్జెట్ లో రైతులకూ , శ్రామిక జనావళికి ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు. ఈరోజు జరిగిన శిక్షణా తరగతులలో బోధకులు ఉదయం మొదటి సెషన్ మానవ సమాజ పరిణామ క్రమం. నేదునూరు రాజమౌళి, భారతదేశ స్వతంత్ర పోరాటం సిపిఐ పార్టీ పాత్ర, జితేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి శిక్షణ క్లాసులకు ప్రిన్సిపల్ గా ఆదర్ శ్రీనివాస్, కార్యదర్శిగా మధ్యల ఏల్లేష్, వ్యవహరించారు. సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, మునగాల బిక్షపతి, మంచాల రమాదేవి, మర్రి శ్రీనివాస్, తామర వెంకటరమణ, శంకర్, మనోహర్, భాష బోయిన సంతోష్, వేల్పుల ప్రసన్నకుమార్, మొండయ్య, చంద్రమౌళి, సదానందం, రాజకుమార్ 200 మంది శాఖా కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజలందరి ఆశలు, ఆశయాలు నెరవేర్చే బడ్జెట్

**ఎంపీ రవిచంద్ర**

**హైదారాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్న రాష్ట్రంలో, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2,90,396 కోట్ల ఈ బడ్జెట్ ప్రజలందరి ఆశలు,ఆశయాలను పూర్తి స్థాయిలో నెరవేర్చేదిగా ఉందని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు సుపరిపాలన అందిస్తున్నారని చెప్పడానికి ఈ బడ్జెట్ ఒక తాజా ఉదాహరణ అని రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీల సంక్షేమానికి రూ.36,750 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.15,233 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.6,229 కోట్లు, మైనారిటీల సంక్షేమానికి రూ. 2,200 కోట్లు,మహిళా శిశు సంక్షేమానికి రూ. 2,131 కోట్లు, ఆసరా పింఛన్లకు రూ.12,000 కోట్లు, కల్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ పథకానికి రూ. 3,210 కోట్లు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. ఈ బడ్జెట్ రైతన్నలు, నేతన్నలు,



గీతన్నలు, విద్యార్థులు, యువత, మహిళలు, దివ్యాంగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందని ఎంపీ రవిచంద్ర ప్రశంసించారు.

# గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**జనగామ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన నిరాహార దీక్ష సోమవాగవరం కలక్టరేట్ ముందు దీక్ష చేపట్టారు. సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలని గిరిజనులకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా దీక్ష చేశారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు దినంగా ప్రకటించి ప్రతి జిల్లాకు జయంతి ఉత్సవాలకు ముందే పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకా రెడ్డి ప్రారంభించారు. సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావత్ శంకర్ నాయక్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రాజు నాయక్, బానోత్ మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోర్ర రంగ్య నాయక్ జిల్లా కార్యదర్శి బానోత్ సృజన్ నాయక్, మూడవత్ రాజు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు లావుడియా అనిల్ చౌహాన్, సేవాలాల్ సేన మండల నాయకులు మరి వివిధ రాజకీయ పార్టీ నాయకులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి పాల్గొని




సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి వచ్చి మద్దతు తెలిపి దీక్షను విరమింప చేశారు. అనంతరం ఏవో కి వినతిపత్రం అందించారు.

## టెన్త్ క్లాస్ మ్యాథ్స్ మోడల్ ఎగ్జామ్‌కు స్పందన

**పరీక్ష రాసిన 2396 మంది స్టూడెంట్స్**

**ఈనెల 24న క్యాష్ ప్రైజేస్ ప్రధానం**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 06 ( ప్రజామంటలు ):** పద్మారావునగర్ లోని శ్రీ సాయి విజ్ఞాన భారతి జూనియర్ కాలేజీ లో టెన్త్ క్లాస్ మ్యాథ్స్ మోడల్ ఎగ్జామ్ ను నిర్వహించారు. ఆదివారం 4 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు సిటీలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్ళకు చెందిన 2396 మంది స్టూడెంట్స్ హాజరయ్యారు.



పాల్గొన్న ప్రతి స్కూల్, ప్రతి స్టూడెంట్ కు ప్రోత్సాహక బహుమతి తో పాటు సర్టిఫికెట్ లను అందచేస్తామని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. అలాగే మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విజేతలకు నగదు బహుమతులను ఈనెల 24 న జరిగే కాలేజీ వార్షికోత్సవంలో ప్రధానం చేస్తామని ఆమె పేర్కొన్నారు. టెన్త్ పరీక్షలంటే విద్యార్థులకు ఉన్న అపోహాలు, భయాలు పొగొట్టేందుకు, మ్యాథ్స్ లో చక్కగా రాణించేందుకు తాము గత రెండు దశాబ్దాల నుంచి ప్రతి ఏడాది మ్యాథ్స్ మోడల్ ఎగ్జామ్ కండక్ట్ చేస్తున్నామని కరస్పాండెంట్ సాయిబాబా, ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.

## జాతీయస్థాయి క్రీడల్లో బంగారు పతకం సాధించిన కాంగ్రెస్ నేత పులి ఆంజనేయులు గౌడ్

**కరీంనగర్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** హైద్రాబాద్ ఎల్ బి ఇండోర్ స్టేడియం లో ప్రారంభమైన జాతీయస్థాయి క్రీడల్లో 18 రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారుల జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో మాస్టర్ “1” 93 కిలోల విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించిన జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ గారు తనకు బంగారు పతకం రావడం



పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తన వెన్నంటే ఉండే పనులు ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన కోచ్ మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు. పులి ఆంజనేయులు గౌడ్ లిఫ్టింగ్ విభాగంలో బంగారు పతకం సాధించడం పట్ల కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు పలువురు నాయకులు అభినందించారు. ఒలంపిక్స్ వరకు ఈ పరంపర కొనసాగాలని సూచించారు.

## శేఖర్ జీ... మీరు మరిన్ని చక్కటి సినిమాలు తీయాలి

**డైరెక్టర్ శేఖర్ కమ్ముల బర్త్ డే వేడుకలు**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పద్మారావునగర్ కు చెందిన స్కై ఫౌండేషన్ నిర్వాహకులు శేఖర్ కమ్ములను కలసి బర్త్ డే విషెస్ చెప్పారు. పూల మొక్కను అందచేసి అభి నందనలు తెలిపారు. ఎన్నో సున్నితమైన అంశాలను మనస్సుకు హత్తు కునేలా సందేశాత్మకమైన సినిమాలకు దర్శకత్వం వహించి, ప్రజల్లో మంచి అభిమానాన్ని సంపాదించుకున్న శేఖర్ కమ్ముల భవిష్యత్ లో మరిన్ని గొప్ప సినిమాలు తీయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా మీడియా జాయింట్ కన్వీనర్‌గా ఎల్లకొండ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా మీడియా జాయింట్ కన్వీనర్ గా



బన్సీలాల్ పేట కు చెందిన సీనియర్ నాయకుడు ఎల్లకొండ శ్రీనివాస్ నియమి తుల య్యారు. ఈ మేరకు ఆదివా రం జరిగిన జిల్లా పార్టీ సమా వేశంలో శ్రీనివాస్ కు నియా మక ఉత్తర్వులను జిల్లా పార్టీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ గౌడ్, సికిం ద్రాబాద్ లోక్సభ సెగ్మెంట్ ఇంచార్జ్ టి.రాజశేఖర్ రెడ్డి లు అందచేశారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పార్టీ పదవికి పూర్తి న్యాయం చేస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ ఉమేశ్ ఖండేల్వాల్, కార్పొరేటర్ సరళ, జిల్లా దళిత మోర్చా ప్రెసిడెంట్ రాజు, నాయకులు ఎస్ వై గిరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేటలో ఉచిత మెడికల్ క్యాంప్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట పురాతన మెట్ల బావి వద్ద ఆదివారం స్థానిక శ్రీవికేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా దాదాపు 500 మంది బస్తీ వాసులకు వివిద వైద్య పరీక్షలు చేసిన వైద్యులు ఉచితంగా మందులను అంద చేశారు. హెల్త్ క్యాంపును ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ.... పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్లు డా. కార్తీక్, డా. సింధూజ, వైద్యులు డా. సీతామూర్తి, డా. అదితి, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



## భా.జా.పా. కార్యవర్గ సమావేశం

**తరిగొప్పుల ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక



శ్రీకృష్ణ గీతా మందిరం నందు మండల కార్యవర్గ సమావేశం నిర్వహించగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కార్యదర్శి సొక్కం అనిల్ యాదవ్, హాజరై ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ ఫిబ్రవరి 10 నుండి 25వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర సమావేశంలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు రాష్ట్ర బడ్జెట్ అన్ని రంగాల వారినీ నిరుత్సాహపరిచింది, కేవలం అంకెల గారెడి అన్నారు. కేంద్ర బడ్జెట్ మధ్య తరగతి వారికి ఎంతో ఉపయోగకరంగా 7లక్షల వరకు పన్నులు నిషేధించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, కర్రే పోశయ్య , గిరిజన మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ ప్రవీణ్ నాయక్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ఎదబోయిన రాజు యాదవ్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్ , మండల నాయకులు సుమన్ నాయక్, జీల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఆర్టీసీ బస్, బైక్ ఢీ ఒకరు మృతి

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం పెంచికలపేట్ గ్రామానికి చెందిన దాట్ల అరవింద్ (30) అనే వ్యక్తి గోదావరిఖని సమీపంలోని 8 ఇంక్లైన్ పోతన కాలనీ వద్ద ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొన్నాయి ఈ ఘటనలో బైకుపై ఉన్న దాట్ల అరవింద్ అక్కడికక్కడే మరణించాడు. గోదావరిఖనిలో బంధువుల ఇంటి వద్ద ఉంటూ సింగరేణి సంస్థలు ఆపరేటింగ్ ట్రైనింగ్ చేస్తున్నాడు. ఘటన స్థలానికి టూ టౌన్ పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.



# ఉపాధి ప్రణాళికలు మారాలి!

నీరుగారుతున్న ఉపాధిహామీ పథకం ప్రగతి వైపు పరుగెత్తేలా చేస్తేనే.. గ్రామాల్లో అభివృద్ధి సాకారం కానుంది. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో నిధులకు కోత విధించారు. మొత్తంగా దీనిని ఎత్తి వేస్తారన్న ప్రచారం సాగుతోంది. ఉపాధికి నిధులు తగ్గించడంపై అన్నిపార్టీల వారు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధిని మరింత పటిష్టంగా అమలు చేసి గ్రామాల అభివృద్ధి దోహద పడాల్సి ఉంది. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం కాగలదు. దశాబ్దంన్నర దాటినా ఇంతకాలం ఉపాధి పనులను చూస్తే బూడిదలో పోసిన పన్నీరుగా మారుతోంది. ఉపాధిహామీని గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకునే వెసలుబాటు ఉండాలి. ఆస్తులను సృష్టించేలా కార్యక్రమాలు ఉండాలి. నిధులను సంపూర్ణంగా వినియోగిం చుకునేలా ఉండాలి. అలాగే ఆయా రాష్ట్రాల సలహాలు తీసుకుని..వారి స్వేచ్ఛమేరకు ఉపాధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. గ్రామాల్లో హరితహారం, వైకుంఠ ధామాలు, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ రోడ్లు, పేలకు ఇంటి నిర్మాణాలు, కాలువల నిర్మాణాలు,రైతులకు కల్లాల నిర్మాణం ..ఇలా అనేకానేక పనులను గుర్తించాలి. ముందుగా రాష్ట్రాలను సంప్రదించడం ద్వారా ఏయే పనులు చేపట్టవచ్చో కేంద్రం రాష్ట్రాల నుంచి సమాచారం తెప్పించుకోవాలి. సర్పంచ్‌లకు శిక్షణ ఇవ్వడం ద్వారా దీనిని గ్రామాల అభవృద్ధిక మూలకేంద్రం చేయాల్సి ఉంది.. వారంతా ఉపాధి పథకం,నిధులు, వినియోగంపై తెలుసుకుని తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునే ప్రణాళికలు సిద్ధం చేయాలి. అప్పుడే గ్రామాల్లో అభివృద్ధి పట్టాలకు ఎక్కుతుంది. నరేగా నిధులతోపాటు రాష్ట్ర బడ్జెట్ నిధులు, ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా ఉపయోగించుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి. నరేగా పథకం కింద కేంద్రం రాష్ట్రానికి ఎంత మొత్తంలో డబ్బులు ఇస్తుందో అంతే మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా చేయాలి. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలోనే నరేగా పనులు జరుగాలి. హరితహారం, శ్మశానవాటికల నిర్మాణం, గ్రామీణ రోడ్లు, రైతులకు కల్లాలు,చెరువుల పునరుద్దరణ వంటివన్నీ నిర్మాణం చేయాలి. గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించడానికి నిధులను ఉపయోగించాల్సి ఉంది. అన్ని గ్రామాలకు కచ్చితంగా బీటీరోడ్లు ఉండేలా రహదారుల వ్యవస్థను నిర్మించాలి. గ్రామాల్లో జరుగుతున్న పనులను అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేయాలి. పనులు జరుగుతున్నాయా లేదా అన్నది సమీక్షించాలి. నిధులు దుర్వినియోగం కాకాకుండా ప్రతి పైసా సద్వినియోగం అయ్యేలా చూసుకోవాలి. ఇలా చేస్తూ పోతే కొంతకాలానికైనా అభివృద్ధి కళ్లకు కనిపి స్తుందనడంలో సందేహం లేదు. ప్రతి గ్రామంలో మొక్కలు నాటి, రక్షించాలి. గుంతలు తవ్వడానికి, నీళ్లు పోయడానికి, ఇతరత్రా పనులకు ఉపాధి నిధులను పూర్తిగా వినియోగించుకోవాలి. అటవీశాఖ అధికారుల సలహాలు,



సాంకేతిక సహకారంతో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. . మొక్కలు పెట్టడం, వాటిని రక్షించడం లాంటి బాధ్యతలు గ్రామ పంచాయతీలు చేపట్టాలన్న సూచనలు సర్పంచ్‌లకు స్ఫూర్తి కావాలి. ఎందరో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందారు. వారందరికి నిధులకు ఇబ్బంది లేకుండా ఉపాధి జోడింపు కావాలి. ఇకపోతే రహదారులు లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ లేని గ్రామాలు ఉన్నాయి. అలాంటి గ్రామాల సర్పంచ్‌లు చొరవ తీసుకుని ముందుకు సాగాలి. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు కచ్చితంగా బీటీ రోడ్లు ఉండాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. దరిమిలా వీరంతా తమ గ్రామాలకు సంబంధించి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. వీటికోసం వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి, పనులు ప్రారం భించేలా కార్యక్రమాలు రూపొం దాలి. అప్పుడే గ్రామీణ నిరుపేద లకు కూలీ కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకం లక్ష్యం నెరవేరగలదు. ఇంతకాలం సిబ్బంది నిర్లక్ష్యం.. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేమితో ఉపాధి పథకం నీరుగారి పోతోంది. ఓ పక్క గ్రామాల్లో కూలీ దొరక్క అల్లాడుతున్న పేదలకు నిరాశను మిగి లిస్తోంది. కూలీ దొరకడం లేదని కూలీలు అంటున్నారు. కూలీలు దొరక్క అసవ్థలు పడుతున్నామని రైతులు అంటున్నారు. గ్రామాల్లో ప్రజలు కూడా ఇదే బాధను వ్యక్తం చేస్తున్నారు. మరి వీరంతా ఏమవుతున్నారు. ఎక్కడ లోపం ఉంది. ఎక్కడ సమన్వయం లోపించింది. అన్నదే అంతుచిక్కని వ్యవహారంగా ఉంది. ప్రధానంగా కేంద్ర,రాష్ట్రాల మధ్య సమన్వయం కుదరడం లేదు. పనుల విషయంలో ప్రణాళికలు లేవు. వేలాది కోట్లు ఉపాధిహామీలో వెచ్చిస్తున్నా బూడిదలో పోసిన పన్నీరులా తయారయ్యింది. గ్రామాల్లో పనులు దొరక్క.. చేతిలో డబ్బులు లేక..నిత్యావసర సరకులు కొనలేక ఇబ్బందులు పడుతున్న అనేకమంది పేదలకు పనులు కల్పించి ఆర్థిక భరోసా అందించాలనే ఉద్దేశంతో కేందప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రారంభంలో కొన్ని పనులకే పరిమితమైన ఈ పథకం.. 52రకాల పనులకు ఈ పథకాన్ని వర్తింపజేసింది. గ్రామాల్లో నీటి సంరక్షణ కోసం చేపడుతున్న పనులు, వ్యవసాయ బావుల నిర్మాణం, ఇంకుడుగుంతలు, మట్టికట్టలు, బావుల పూడికతీత, నాడేపు కంపోస్టు, వర్మీకంపోస్టు నిర్మాణాలు, వంట గదులు, పాఠశాలల మరుగుదొడ్లు, శ్మశానవాటికలు తదితర వాటిని చేపట్టాల్సి ఉంది. పనులు చాలా ఉన్నప్పటికీ.. వాటిని చేయించడంలో గ్రామీణ స్థాయిలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తు న్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పాటు ప్రభుత్వం నుంచి ఉపాధిహామీ డబ్బులు సైతం సకాలంలో రాకపోవడంతో కూలీలు ఈ పనులకు వెళ్లేందుకు అనాసక్తి చూపుతున్నట్లు సమాచారం. పనులకు సాంకేతికత కూడా తోడుకావడంతో నిబంధనల మేరకు పనులు చేయాల్సి ఉంటుంది. ఆయా గ్రామాల సర్పంచ్‌ల ప్రతిభ,పట్టుదల తోడైతే ప్రగతి సాధ్యం కాగలదు. అందుకు సత్వరంగా ఉపాధిహామీ విధివిధానా లను మార్చుకుంటే మంచిది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...


-ఎడిటర్

## అనసూయ

"ఏంటి అను ? ఎంత చెప్పినా వినవు. నీ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నావు. " ఎంతో అనునయంగా చెప్పాడు ఛార్లెస్.

" ఏంటి భవిష్యత్తు, భవిష్యత్తు అంటున్నావు? నీ భవిష్యత్తు నా భవిష్యత్తు ఒక్కటే. పదేపదే ఎందుకు అలా మాట్లాడుతున్నావు చారు ? " అంది అనసూయ ఛార్లెస్ నోటిలో నుంచి కారుతున్న సొంగను గుడ్డతో తుడుస్తూ.

"లేదు అను. నా మాట విను. నీ వయస్సు నిండా పాతిక కూడా లేదు. మనం కలిసివుంది కేవలం మూడు సంవత్సరాలు. మన అదృష్టం కొద్ది పిల్లలు కూడా లేరు. ఇక సంవత్సరం కంటే ఎక్కువ కాలం నేను బ్రతకనని , బ్రతికినా పసి పిల్లాడిలా బ్రతకాలని డాక్టర్లందరూ కరాఖండిగా చెప్పేశారు కదా. ఇంకా నాకు ఊడిగం చేస్తూ నీ జీవితాన్ని పాడు చేసుకోమాకు. నేను చెప్పేది విను. " ఆయాసంగా ముద్దముద్దగా మాట్లాడు



తున్నాడు ఛార్లెస్.

"చాల్లే చారు. ఇంకా మాట్లాడాకు. నీకు ఏమీ కాదు. నా ప్రేమతో నిన్ను బ్రతికించుకుంటాను. వైద్యం చేయలేని పనులెన్నో ప్రేమ చేస్తుంది. నువ్వు నాకు ఈ మూడు సంవత్సరాలలో ఇచ్చిన ప్రేమ నాకీ జన్మకు చాలు. నిన్ను నా బిడ్డలా జీవితాంతం సాకుతాను. నా గత జీవితం గురించి నీకు తెలుసు కదా! అనవసరంగా మనస్సు పాడు చేసుకోమాకు. ఏమీ కాదు. నీకు నేనున్నాను. నాకు నువ్వు తోడుంటావు. కాసేపు నిద్రపో !"

ఛార్లెసి అయిష్టంగానే కళ్ళు మూసుకున్నాడు. ఇంతలో నర్స్ వచ్చి డాక్టర్ గారు రమ్మంటున్నారని చెప్పింది. అనసూయ ఛార్లెస్ కు దుప్పటి కప్పి, డాక్టరును కలవటానికి వెళ్ళింది.

"సర్ ! మే ఐ కమిన్? " డాక్టర్ ఛాంబర్ డోర్ తట్టి అడిగింది.

"ఎస్.. ప్లీజ్ కమిన్. కూర్చోండి. చూడండి అనసూయగారు ! మీరు ఇక్కడకొచ్చి రెండు నెలలై పోయింది. మీ కంపెనీ వారు ఇక ఇన్స్యూరెన్స్ ఇవ్వరట. అంతే కాదు. ఇంకా కొత్తగా ఛార్లెస్ కు చేయవలసిన ట్రీట్ మెంట్ కూడా ఏమీ లేదు. ప్రముఖ న్యూరాజిస్ట్ డాక్టర్ పరమేశ్వరన్ గారి అభిప్రాయం కూడా తీసు కున్నాము. వారు చెప్పిందేమంటే, ఛార్లెస్ వెన్నెముకలో లింక్ పోయింది. ఆపరేషన్ ద్వారా సరిచేసే ప్రయత్నం చేస్తే, అసలు ప్రాణానికే ముప్పు. ప్రపంచంలో ఎక్కడా ఇప్పుడు దీనికి చికిత్స లేదు. అందుకని మీరు ఇంటికి తీసుకు వెళ్ళండి. మేము రాసిచ్చే మందులు జీవితాంతం వాడాలి. ఒక మనిషి నిరంతర కనిపెట్టుకొని వుండాలి. ఏదైనా అత్యసరం అనిపిస్తే ఇదిగో ఈ నెంబరుకు ఫోన్ చేయండి. ఓ.కే. ఈ రోజు డిచార్జ్ చేస్తారు." అని ఆ కేసుకు సంబంధించిన ఫైల్ ఆమె చేతికి ఇచ్చి, " ఓకే. ఇక మీరు వెళ్ళ వచ్చు " అని కాలింగ్ బెల్ కొట్టాడు. వచ్చిన సిస్టరుకు వివరాలు చెప్పి పంపించాడు డాక్టర్.

అనసూయ తల్లిదండ్రిలిద్దరూ సివిల్ సర్వెంట్స్. అమ్మ ఐపిఎస్., నాన్న ఐఏఎస్. ఒకరు ఆంధ్రాలో మరొకరు ఝార?ండులో. నెలకు ఒకటి రెండు సార్లు కలుసుకుంటారు. కలుసుకున్నప్పుడు కూడా మనస్సు విప్పి మాట్లాడుకోరు. ఎవరు ఎంత సంపాదించారో ఎలా పొదుపు చేసుకుంటున్నారో, ఏమేమి కొంటున్నారో ఇంకా ఎలా సంపాదించ వచ్చో , ఎలా దాచుకోవచ్చో మాట్లాడుకుంటారు నిసిగ్గుగా, నిర్భయంగా. ఆలు మగలు కాబట్టి శారీరకంగా శరీర వాంఛలు తీర్చుకోటానికి కలుసుకుంటారు. తత్ఫలితంగా అనసూయ పుట్టింది. పాలిచ్చి పెంచింది ఆయ. అమ్మ నాన్నల ప్రేమ అంటే ఏమిటో తెలియదు పాపం. స్కూల్ కు వెళ్ళే వయస్సు రాగానే ఒక మంచి ఇంటర్నేషనల్ స్కూల్లో చేర్పించారు. పొద్దున్నే జిమ్ము, సాయత్రం స్కూల్ అయిపోయాక స్విమ్మింగ్. రోజంతా బిజీబిజీ. అమ్మ దగ్గర స్కూల్ రోజుల్లో. స్కూల్ సెలవుల్లో నాన్న దగ్గరకు. ఎక్కడవున్నా ఒక్కటే. ఊరకే గుడ్ మార్నింగ్, గుడ్ నైట్ లు చెప్పటానికే అమ్మ నాన్నలు. అన్ని పనులు ఆయానే చేసి పెడుతుంది. తనకు ఏది కావాలన్నా ఆయాతో వెళ్ళి కొనుక్కో వచ్చు. 'ఎందుకు ? ఏమిటి?' అని అడిగే వాళ్ళు లేరు. గౌహతి ఐఐటీలో ఇంజనీరింగ్ చేసేటప్పుడు ఛార్లెస్ పరిచయమయ్యాడు. క్లాసులో ఇద్దరూ మొదటి రెండు ర్యాంకుల్లో ఉండేవారు. పోటీబడి ఒకరిని మించి ఒకరు మార్కులు తెచ్చుకోవాలనే ప్రయత్నంలో ఒకరికొకరు దగ్గరయ్యారు. మానవ సంబంధాలకు మొఖం వాసిపోయివున్న అనసూయ ఛార్లెస్ కుటుంబాన్ని చూసి మరీ దగ్గరయ్యింది. ఆ కుటుంబంలో డబ్బుకోసం కాక ఒకరి బాగోగులు కోసం మరొకరు చేసే త్యాగాలు అనసూయకు బాగా నచ్చాయి. ఛార్లెస్ స్నేహం అనసూయకు మరో నూతన ప్రపంచాన్ని చూపించింది. జీవితాంతం ఛార్లెస్ తో కలసి బ్రతకాలని నిర్ణయించుకుంది.

అమ్మ నాన్నలకు తన ప్రేమ విషయం చెప్పింది. అందరి తల్లిదండ్రుల్లాగానే కాదుకూడదు అన్నారు. డిగ్రీ పూర్తికాగానే యుఎస్ వెళ్ళి ఎమ్మెస్ చేయాలన్నారు.

" లేదు. నాకు మైక్రోసాఫ్ట్ లో మంచి ఆఫర్ వచ్చింది. సెప్టెంబర్ లో నేను జాయినవుతాను. ఛార్లెస్ కూడా జాయినవుతాడు. నెక్స్ట్ మార్చ్ లో పెళ్ళి చేసుకుంటాము. "తన అభిప్రాయాన్ని చెప్పేసింది. కలెక్టర్ ఎస్పీలిద్దరు ఒకరి మొఖాలొకరు చూసుకున్నారు.

"నీ మీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాము?"

"నేను కూడా మీ మీద ఎన్నో ప్రేమలు పెట్టుకున్నాను. మీరెప్పుడైనా నా గురించి ఒక్కటంటే ఒక్క గంట మీ సమయాన్ని ఉపయోగించారా? "

" అనూ ! ఏమిటా మాటలు? నువ్వింకా చిన్న పిల్లవు కాదు కదా ? నీకు మా ఉద్యోగాలు ఎలాంటివో తెలీదా ? "

"అవును ఈ దేశంలో మీరిద్దరే గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారు. ఉన్న ఒక్కగానొక్క కూతురు ఏం చేస్తుంది? ఏం చదువుతుంది? తనకు అసలేం కావాలి? అని ఎప్పుడైనా తెలుసుకున్నారా?" అనేక సంవత్సరాలుగా తన మనస్సులో రగిలిపోతున్న ప్రశ్నలను సంధించింది.

"అవన్ని తెలుసుకున్నాం కాబట్టే, మంచి స్కూల్లో, మంచి కాలేజీల్లో చేర్పించాము. "

" ఔనౌను. మంచి స్కూళ్ళు, మంచి కాలేజీలు. అంతే గానీ, అసలు నా మనస్సులో ఏముందో ఎప్పుడైనా తెలుసుకున్నారా? " కోపంతో రగిలిపోతూ అడిగింది.

" నువ్వెప్పుడైనా నా కిది వద్దు, ఇది కావాలి. అని అడిగావా? నువ్వు అడిగింది మేమెప్పుడైనా కాదన్నామా? " అంతే కోపంగా ప్రశ్నించింది.

-మండవ.సుబ్బారావు
9493335150

(మిగతా భాగం రేపటి సంచికలో)

## తెలుగు సాహితీ పరిశోధనా పితామహుడు వేటూరి ప్రభాకర శాస్త్రి

### ఫిబ్రవరి 7...వేటూరి ప్రభాకరశాస్త్రి జయంతి

ఏదో ఒక రంగాన్ని ఎన్నుకుని అందులోనే జీవితాన్ని గడిపేవారు సామాన్యులు. కోరుకుని ఎన్నుకున్న రంగంలో నిరంతర కృషి సల్పుతూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే వారు అసామాన్యులు. కాలూనిన అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ, ఆయా రంగాల్లో పరిపూర్ణతను సాధించి, నిష్ణాతులై, ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేవారే మహనీయులు. తెలుగు సాహిత్య లోకంలో చివరి కోవకు చెందిన మహనీయులు, మహామహులు వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు సాహిత్యానికి సక్రమమైన రూపం కల్పించి, ప్రజలందరికీ అందించే ప్రయత్నంలో తమ జీవితాలను ధారపోసిన మహనీయుల్లో అగ్రగణ్యులు వేటూరి.

చరిత్రలో లభ్యమవుతున్న, మొట్ట మొదటిదిగా భావించ బడిన తెలుగు పదము "నాగబు" అని కనుగొన్నది ఆయనే కావడం విశేషం. "భాష అడవి వంటిది- కవిత ఉద్యానవనం వంటిది. ఉద్యానవన పెంపు సొంపులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం" అని గట్టిగా నమ్మారు. చిన్నతనంలోనే సంపాదించుకున్న "శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి" అనే గొప్ప పేరును తృణ ప్రాయంగా త్యజించి, తన జీవితానికి అర్థం పరమార్థం అవధానం కాదని, నిరంతర పరిశోధన అని నిర్ణయించుకుని, పరిశోధనకే అంకితమైన ధన్య జీవి వేటూరి.



వేటూరి ప్రభాకరశాస్త్రి (ఫిబ్రవరి 7, 1888 – ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకులు, చరిత్రకారులు, రచయిత, విమర్శకులు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితులు. వేటూరి కేవలం మేధావి మాత్రమే కాదు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలను పేర్చిన మేస్త్రీ. ఆయన రచయిత మాత్రమే కాదు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యులు. పన్నెండో ఏటే పరభాషలో కవిత చేసిన అనన్య సామాన్యులు. పిన్నవయసు శతావధాని. తెలుగు లిపి ప్రాచీనతకు ఆధారంగా దొరుకుతున్న మొట్టమొదటి తెలుగు పదం "నాగబు" గురించి వెలుగు లోనికి తెచ్చిందే వేటూరే కావడం విశేషం. తరువాత కాలంలో అది 'నాగబుద్ధి' అనే పేరులో చివరి అక్షరం మరుగై పోగా 'నాగబు' మాత్రమే శాస్త్రికి దొరికిందని పండితులు తేల్చారు. పదం ఏదయినా మన లిపి ప్రాచీనతను వెదకటానికి అది చాలా తోడ్పడిందనేది కాదన లేని వాస్తవం. ప్రభాకర శాస్త్రి 'నాగబు' తెలుగువారి చరిత్ర గురించిన కొత్త ఆలోచన లకు దోహదపడింది అనేది సత్యం. తొలిసారిగా అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ఆయనే. అయిదు శతాబ్దాలకు పైగా మరుగున పడిన పదకవితా పితామహుని గురించి తెలియని పరిస్థితుల్లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రి వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన "అన్నమాచార్య చరిత్ర"ను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన పదాలకు ప్రాచుర్యం కల్పించారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను గురించీ ఈ తరానికి తెలియ జేసింది ఆయనే.

కాలగర్భంలో కలిసి పోతున్న తెలుగు సంస్కృతీ చరిత్ర పునరుద్దరకోసం కంకణ ధారియై, దీక్షాదక్షులై సిద్ధి పొందిన తాపసి ఆయన. ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళే పల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ప్రభాకర శాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామము లోనే నడిచింది. తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చు కొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించారు.

16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ప్రభాకర శాస్త్రి చెప్పుకున్నారు. తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశారు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండే వారు. ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యాలు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఆయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు.

శృంగార శ్రీనాథం, క్రీడాభిరామం, బసవ పురాణం, రంగనాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాటుపద్య మణి మంజరి, అన్నమాచార్య కీర్తనలు, తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్క, తొలి తెలుగు శాసనము... తదితరాలను ఈరోజు అందుబాటులో ఉంచడానికి వేటూరి కృషియే కారణం. తమిళ, కన్నడ భాషలతో బాగా పరిచయము ఏర్పరచుకొని, ఆండాళ్ రాసిన కొన్ని తమిళ పాశురాలను తెలుగులోకి అనువదించారు. మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో విస్తృత పరిశోధనలు చేశారు. అప్పటి వరకూ వెలుగులోకి రాని ఎన్నో తాళపత్రాలు, శాసనాలు, పుస్తకాలను పరిష్కరించారు. తాను ప్రచురించిన ప్రతి గ్రంథానికీ విపుల పీఠికా నిర్మాణం గావించారు. ముప్పయి సంవత్సరాలు మద్రాసులోనే ఉండి సాహితీ సరస్వతికి ఎనలేని సేవ చేశారు. శాస్త్రి సంస్కృత రూపకాలను తెలుగులోకి అనువాదం చేశారు.

తెలుగు సాహితీ లోకంలో లబ్ధప్రతిష్ఠులు, పండితులు, పరిశోధకులు, ప్రాచీన వ్మాయ ప్రియులు అయిన వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు దేశంలో బాల బాలికలు పాడే పాటలు, పలికే మాటలు, చెప్పుకునే కథలు కొన్నింటిని సేకరించి 'భారతి' (1930)లో 'బాల భాష' అనే పేరుతో ప్రచురించారు.

ప్రభాకరశాస్త్రిని కవిగా, చరిత్ర పరిశోధకులుగా, శాసన పరిశోధకులుగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా, సంస్కృత రూపకాను వాదకర్తగా, తాళపత్ర గ్రంథ వివరణ రచయితగా, అన్నమయ్య సంకీర్తన సాహిత్యోద్ధారకులుగా, అన్నమాచార్య ఉత్సవాల ప్రథమ ప్రారంభకులుగా తెలుగు ప్రజలు చిర కాలం గుర్తుంచు కుంటారు. ఆయన తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## పౌరసరఫరాల అక్రమాలపై టాస్క్‌ఫోర్స్

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు ఐదు బృందాలతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు ఈ సారి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేశారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు



కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. పౌరసరఫరాల సంస్థ బోర్డు సమావేశంలో ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం విశ్రాంత పోలీసు అధికారులతో సహా వాణిజ్యపన్నుల శాఖ, రెవెన్యూ శాఖలకు చెందిన 20 మంది సభ్యులతో పౌరసరఫరాల శాఖ ఐదు బృందాలుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలిస్తారు. మొదటి దశ, రెండో దశ, రవాణా తనిఖీలు చేస్తారు. ఈ బృందాలు రాష్ట్ర వ్యాప్తంగా వారికి కేటాయించిన ప్రాంతాల్లో పర్యటిస్తూ అక్రమ రవాణాదారులపై కేసునమోదు చేయనున్నారు. సమాచారాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ, కలెక్టర్, ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తారు. వీటి ఆధారంగా ఆక్రమణదారులపై కలెక్టర్ చర్య తీసుకుంటారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తేదారులపై చర్యలు తీసుకుంటారు.

## ఉపాధి బిల్లుల మంజూరులో నిర్లక్ష్యం: కోర్టుల్లో కేసులు

ఉపాధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులో ఆలస్యం కారణంగా గ్రామాల్లో కూలీలు పనులకు రావడానికి ఇష్టపడడం లేదు. వారానికి



ఒకసారి కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ కేంద్రం నుంచి నిధులు సకాలంలో విడుదల కాకపోవడం మూలంగా నెలలతరబడి ఈ పనులకు వెళ్తున్న కూలీలు వేతనాలు కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. దీంతో చాలా మంది ఈ పనులపై అనాసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా చాలా గ్రామాల్లో పనులు చేపట్టేందుకు అనువైన వాతావరణం ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం ఫలితంగా పనులు కొనసాగడం లేదు. కేవలం వేసవిలో మాత్రమే ఈ పనులను చేపడుతున్నారు. 52రకాల పనులు చేయించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. చాలా చోట్ల అమలు కావడం లేదు. కొన్ని చోట్ల సిబ్బంది ప్రత్యేకశ్రద్ధ కనబర్చి ఈ పనులను చేపడుతున్నారు. ఫలితంగా పల్లెల్లో కూలీ పనులు లభించక పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సివస్తోంది. పల్లెలో అనేకమంది పేదలు కూలీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నారు.

వ్యవసాయ పనులతో పాటు ప్రస్తుత ఉపాధిహామీ పథకంపైనే నమ్మకం పెట్టుకున్నారు. ఉదయం పూట ఈ పనులకు వెళ్లిన తర్వాత మళ్లీ వ్యవసాయ పనులకు వెళు తున్నారు. దీంతో పేదలకు ఈ ఉపాధి డబ్బులు ఆర్థికంగా చేదోడుగా నిలుస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో సమావేశం నిర్వహిస్తే ఇరు శాఖల అధికారుల మధ్య సమన్వయం కుదిరే అవకాశముంది. గ్రామాల్లో అవసరమైన పనుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో కసరత్తు చేసి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. నిజంగానే అలాచేసివుంటే ఉపాధిహామీ పథకంలో అనుసంధానించిన ఆయా శాఖల అధికారుల సమన్వయంతో మరింత మెరుగైన పనితీరుకు ఆస్కారం ఏర్పడేది. నిజానికి ఇదంతా ఓ గందరగోళ వ్యవహారంగా ఉంది.

# బడ్జెట్‌లో దళితబంధుకు పెద్దపీట

## రూ.17,700 కోట్లు కేటాయించిన ప్రభుత్వం



హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన దళితబంధు పథకానికి రూ.17,700 కోట్లు కేటాయించారు. ఒక్కో నియోజకవర్గంలో ఎంపిక చేసిన దళితులకు ఆర్థిక సాయం అందనుంది. ఆర్థిక మంత్రి హరీశ్ రావు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,90,396 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఇందులో దళితుల అభ్యున్నతికి పెద్దపీట వేశారు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి ఇన్నేండ్లయినా దళితవాడలు నేటికీ వెనుకబాటు తనానికి, పేదరికానికీ చిరునామాలుగానే ఉండిపోతున్నాయి. ఈనేపథ్యంలో అణగారిన దళితజాతి సమగ్ర అభ్యుదయం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకమే దళితబంధు. దళితజాతి స్వశక్తితో, స్వావలంబనతో జీవించాలనే బలమైన సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకానికి రూపుదిద్దారు. చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. దళితబంధు సాయం వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా.. ఆ సంపద సామాజిక పెట్టుబడిగా మారి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడటానికి తోడ్పడుతున్నది. దళిత సోదరులు వ్యాపార రంగంలోనూ ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వ లైసెన్సుల ద్వారా చేసుకునే లాభదాయక వ్యాపారాల్లో రిజర్వేషన్లను అమలు చేస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు.

# వైద్యరంగానికి భారీగా కేటాయింపులు

## ఆరోగ్య రంగానికి బడ్జెట్‌లో రూ.12,161 కోట్లు



హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): రాష్ట్రంలో నిరుపేదలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేం దుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు, జిల్లాకో మెడికల్ కాలేజీల నిర్మాణానికి కృషి చేస్తుంది. బస్తీ దవఖానాలు, పల్లె దవాఖానాలను అభివృద్ధి చేస్తుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి భారీగా నిధులు కేటాయించారు. ఈ వార్షిక బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి రూ.12,161 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. గర్భిణుల్లో పోషకాహారం తలెత్తకుండా ఉండేందుకు ప్రారంభించిన కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ కోసం రూ.200 కోట్లను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించారు. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ పథకాన్ని గత ఏడాది డిసెంబర్ 21న ప్రారంభించారు. గర్భిణుల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూలు, వికారాబాద్‌లో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ ప్రారంభించారు. ఈ ఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్టు అసెంబ్లీలో బ్జడెట్ ప్రసంగం సందర్భంగా మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా ప్రతి ఏటా దాదాపు 4 లక్షల మంది గర్భిణులు లబ్ది పొందుతారని తెలిపారు. ఇక, ఆరోగ్య శ్రీ పథకం కింద గత ఏడాది రూ.981 కోట్లు కేటాయించగా.. ఈ సారి దాన్ని 1,101 కోట్లకు పెంచారు. ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ( ఈహెచ్ఎస్ ) కింద 362 కోట్లను కేటాయించారు.

# సర్పంచ్‌ల ఖాతాల్లో నేరుగా నిధులు

## రూ.4,800 కోట్లు వేస్తామని హరీష్‌రావు ప్రకటన



హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 6,300 కోట్లు రుణమాఫీ కోసం కేటాయించామని మంత్రి హరీష్ రావు ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్ అండ్ బీ శాఖకు రూ. 2,500 కోట్లు కేటాయిస్తే.. ఈ సారి కేవలం రోడ్ల మరమ్మతుల కోసమే రూ. 2,500 కోట్లు కేటాయించామని చెప్పారు. యూనివర్సిటీ హాస్టల్ కోసం రూ.500 కోట్లు అలాట్ చేసినట్లు హరీష్ ప్రకటించారు. సర్పంచ్ లకు నిధులు రాలేదనే సమస్య ఇకపై ఉండదని... ఇప్పట్నుంచి డైరెక్ట్ గానే నిధులు వేస్తామని హామీ ఇచ్చారు. రూ.4,800 కోట్లు సర్పంచ్‌ల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. ఉద్యోగ నియామకాల కోసం రూ.1000 కోట్లు అదనంగా కేటాయించినట్లు ఆర్థిక మంత్రి చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులు, సెర్ఫ్ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ శుభవార్త చెప్పారని .. మైనార్టీ శాఖకు కూడా నిధులు పెంచామని స్పష్టం చేశారు.

# గిరిజనబందు ఊసులేని బడ్జెట్

## నిరుద్యోగ భృతికి అవకాశమివ్వని హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో వారికి మొండిచేయి చూపింది. దళిత బంధు తరహాలోనే గిరిజనుల కోసం త్వరలో గిరిజన బంధు అమలు చేస్తామని గతేడాది సెప్టెంబర్ లో ఆదివాసీ, జంజారాల ఆత్మీయ సభలో ప్రకటించిన సీఎం కేసీఆర్.. ఆ మాట మరిచిపోయారు. 2023-24 బడ్జెట్‌లోలో గిరిజన బంధు కోసం నిధులు కేటాయిస్తారని ఆదివాసీలు, గిరిజనులు ఆశగా ఎదురు చూశారు. కానీ బీఆర్ఎస్






ప్రభుత్వం మాత్రం ఆ ఊసెత్తలేదు. గిరిజన బంధు కోసం ఒక్క రూపాయి కూడా ప్రతిపాదించలేదు. 018 ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ కార్యరూపం దాల్చడం లేదు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా.. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి కూడా నిరుద్యోగ భృతి అందించలేదు. 2022-23 బడ్జెట్లో నిరుద్యోగభృతి కోసం రూ. 3 వేల కోట్లు కేటాయించినా.. ఆ ఏడాది మాత్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దీంతో ఈ పథకాని ప్రభుత్వం అటకెక్కించిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఈటెలను ఆలింగనం చేసుకున్న ఎమ్మెల్యే మర్రి

## రాజకీయాలకన్నా బంధాలే మిన్న అని వ్యాఖ్య



హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): అసెంబ్లీ అవరణలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ఈటెలను కలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆలింగనం చేసుకున్నారు. బంధాల ముందు రాజకీయాలు బలాదూర్ అని నిరూపించారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను దగ్గరకు వెళ్లి మరీ మంత్రి కేటీఆర్ పలకరించిన విషయం తెలిసిందే. ఇకసోమవారం సిఎల్పీ కార్యాలయాలు.. బిల్డింగ్ వైపు ఈటల వెళుతుండగా.. ఆయనను దూరం నుంచి టీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి విష్ చేశారు. ఈటల చూడకపోవడంతో జనార్దన్ రెడ్డి దగ్గరకు వెళ్లి మరీ విష్ చేశారు. దీంతో ఈటల అవాక్కయ్యారు. ఈ నేపథ్యంలో ఈటల, మర్రిల మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. తనను విష్ చేసిన మర్రి జనార్ధన్ రెడ్డితో ఈటల.. 'ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నన్ను విష్ చేసే ధైర్యం చేస్తారా?' అన్నారు. దీనికి మర్రి.. రాజకీయాలు వేరు.. మానవ సంబంధాలు వేరు. విష్ చేసే ధైర్యం ఎందుకు లేదంటూ ఈటల రాజేందర్‌ను మర్రి ఆలింగనం చేసుకున్నారు. అసలు ఇప్పుడు విలువలు ఎక్కడున్నాయని ఈటల ప్రశ్నించారు. వేడి నూనెలో వేయించి ఎలా ఉందని అడిగినట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక అక్కడే ఉన్న బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సైతం వేర్వేరు పార్టీల నేతలు మాట్లాడుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. నేను పనుల కోసం హరీష్ రావును కలిస్తే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు మీడియాలో వస్తోందన్నారు. అక్బరుద్దీన్ మిత్రులకు కేటీఆర్ అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదన్నారు. వారి పని చేయడం సాధ్యం కాదని కేటీఆర్ మొహం చాటేస్తున్నారన్నారు. దీంతో అక్బరుద్దీన్‌కు మండి అసెంబ్లీలో కేటీఆర్‌పై ఘాటుగా ఆగ్రహం వ్యక్తం చేశారని రఘునందన్ రావు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగానికి పెద్దపీట

## మౌళిక వసతుల పెంపునకు కృషి

## కొత్త భవనాల నిర్మాణం కోసం రూ.500 కోట్ల కేటాయింపు




హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): తెలంగాణలో విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. రాష్ట్రంలో గురుకుల విద్యకు పెద్దపీట వేశారు.విద్యాసంస్థల్లో మౌలిక వసతుల మెరుగుకు రూ.7,789 కోట్లు కేటాయించారు. మనవూరు-మనబడి కింద పాఠశాలల అభివృద్ధి వేగంగా సాగుతోంది. పలు ప్రాంతాల్లో కార్పోరేట్ స్కూళ్లను మించి స్కూళ్లు అద్భుతంగా తయారయ్యాయి. పేద పిల్లలు చదువులో ముందుండాలంటే గురుకుల విద్య ద్వారానే సాధ్యమని విశ్వసించిన సీఎం కేసీఆర్.. రాష్ట్రంలో గురుకుల విద్యకు పెద్దపీట వేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 293గా ఉన్న గురుకులాలను ఇప్పుడు 1,002కు పెంచారు. నాడు వసతుల లేమితో 1.31 లక్షల మంది విద్యార్థులు గురుకులాల్లో చదివేవారు. ఇప్పుడు సకల వసతులతో 5.59 లక్షల మంది విద్యార్థులు గురుకుల విద్యను అభ్యసిస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో గురుకులాలకు బడ్జెట్ కేటాయింపులు రూ.784 కోట్లు ఉండగా.. 2022-23 బ్జడెట్ నాటికి అది 3,400 కోట్లకు పెరిగింది.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగు కోసం ప్రభుత్వం మన ఊరు మన బడి అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. మొత్తం 26,065 పాఠశాలల్లో దశల వారీగా మూడు దశల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చనున్నారు. అందుకోసం బ్జడెట్‌లో రూ.7,289 కోట్ల నిధులను కేటాయించారు. మొదటి దశలో భాగంగా రూ.3,497 కోట్ల నిధులతో 9,123 పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. అదేవిధంగా యూనివర్సిటీల్లో మౌలిక వసతుల కల్పన, హాస్టల్ భవనాల ఆధునీకరణ, కొత్త భవనాల నిర్మాణం కోసం ఈ బడ్జెట్‌లో రూ.500 కోట్లను కేటాయించారు.అదేవిధంగా విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించడం కోసం రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికీ శిక్షణ ఇచ్చారు. ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు ఎంసెట్, నీట్, జేఈఈ తదితర ప్రవేశపరీక్షల కోసం ప్రభుత్వం శిక్షణ ఇస్తున్నది. రాష్ట్రంలో సాంకేతిక విద్యకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేసింది. గత ఎనిమిదిన్నర ఏండ్లలో కొత్తగా 14 పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేసింది. ఈ విద్యాసంవత్సరం మహేశ్వరం, మణుగూరులో పాలిటెక్నిక్ కళాశాలలు ప్రారంభం కానున్నాయి. జేఎన్టీయూ పరిధిలో ప్రభుత్వం 4 కొత్త ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల కోసం ప్రభుత్వం సన్నబియ్యంతో భోజనం పెడుతున్నది. రాష్ట్రంలోని 28,606 పాఠశాలలకు చెందిన 25.26 లక్షల మంది విద్యార్థులతోపాటు, 4,237 హాస్టళ్లు, ఇతర విద్యాసంస్థలకు చెందిన 9.77 లక్షల మంది విద్యార్థులకు ఈ సన్నబియ్యం భోజనం అందిస్తున్నారు. దీని కోసం ప్రతి నెల 21,868 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని, పోర్టి÷డ్ రైస్‌ను సరఫరా చేస్తున్నారు. ఇక పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకం కింద వంటలు చేసేవారి పారితోషికాన్ని ప్రభుత్వం రూ.1000 నుంచి రూ.3000లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కాగా, రాష్ట్రంలో విద్యా వికాసం కోసం వివిధ శాఖల ద్వారా కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నది. ఇందులో భాగంగా ప్రజలను కూడా స్కూళ్ల అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తోంది. ఇప్పటికే అనేకమంది తమ గ్రామాల్లో పాఠశాలల అభివృద్ధి ముందుకు వస్తున్నారు.

# రూ. 90 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ

## బడ్జెట్‌లో రైతుల రుణమాఫీ కోసం రూ. 6,385 కోట్లు

## ప్రతి రంగానికి పెరిగిన కేటాయింపులు: మంత్రి హరీష్ రావు



హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): రాష్ట్రంలోని రైతులకు మంత్రి హరీశ్‌రావు శుభవార్త వినిపించారు. 2023-34 బడ్జెట్‌లో రైతుల రుణమాఫీ కోసం రూ. 6,385 కోట్లు కేటాయించామన్నారు. రూ. 90 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం సోషియో ఎకానమిక్ సర్వే విడుదల సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని వెల్లడించారు. రైతు బంధు పథకానికి కూడా రూ. 275 కోట్లు పెరిగాయన్నారు. రైతు బీమా పథకానికి రూ. 123 కోట్లు పెంచామన్నారు. ఫీజు రియింబర్స్‌మెంట్, మెస్ నిధులను రూ. 4,690 కోట్ల నుంచి రూ. 5,609 కోట్లకు పెంచామని తెలిపారు. మొత్తంగా రూ. 919 కోట్లు పెరిగిందన్నారు. 33 జిల్లాల్లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేయబోతున్నాం.. ఇందు కోసం బడ్జెట్‌లో రూ. 200 కోట్లు కేటాయించామని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు ఈ బడ్జెట్‌లో రూ.460 కోట్లు అధికంగా కేటాయించామన్నారు. గతంలో రూ. 2,750 కోట్లు కేటాయిస్తే, ఈ బడ్జెట్‌లో రూ. 3,210 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు.

రహదారుల నిర్వహణ కోసం బ్జడెట్‌లో అతి ఎక్కువగా నిధులు కేటాయించుకున్నాం. ఇందుకు రూ. 2500 కోట్లు కేటాయించాం. పంచాయతీరాజ్ శాఖలో కూడా రోడ్ల నిర్వహణ, మరమ్మతుల కోసం రూ. 2 వేల కోట్లు కేటాయించాం. మెరుగైన రోడ్లను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి నిధులను నేరుగా స్థానిక సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పలు యూనివర్సిటీలలో హాస్టల్స్ సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. నూతన హాస్టళ్ల నిర్మాణానికి, ఆధునీకరణకు ఈ బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయించామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 80 వేల ఉద్యోగాల ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది అని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఆరోగ్య శాఖలో 950 మందిని రిక్రూట్ చేశాం. పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీ చివరి దశలో ఉంది. ఈ నేపథ్యంలో రూ. 1000 కోట్లు కొత్త ఉద్యోగుల కోసం బడ్జెట్‌లో కేటాయించాం. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను ఏప్రిల్ 1 నుంచి క్రమబద్ధీకరిస్తాం. సెర్ఫ్ ఉద్యోగుల పేస్కేల్‌ను ఏప్రిల్ 1 నుంచి సవరిస్తాం అని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ శాఖ ఆర్ అండ్ బీలో విలీనమైంది అని మంత్రి తెలిపారు. ఆర్ అండ్ బీలో హౌసింగ్ కోసం రూ. 12 వేల కోట్లు కేటాయించాం. సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించాలనుకునే వారికి ఈ నిధులు కేటాయిస్తాం. రూ. 12 వేల కోట్లకు, డబుల్ బెడ్రూం ఇండ్లకు కేటాయించిన నిధులతో ఎలాంటి సంబంధం లేదు. సొంత జాగలో ఇండ్లు నిర్మించుకునేవారికి రూ. 3 లక్షల చొప్పున మంజూరు చేస్తాం అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# దేశానికి స్ఫూర్తిని ఇచ్చేలా రాష్ట్ర బడ్జెట్

## దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,ఫిబ్రవరి6(ప్రజామంటలు): కేంద్రంలోని మోదీ బడ్జెట్ దేశాన్ని నిరుత్సాహ పర్చితే కేసీఆర్ బడ్జెట్ మాత్రం దేశానికి స్ఫూర్తినిస్తుందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. రూ. 2.9 లక్షల కోట్లతో తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయమన్నారు. దేశానికి స్ఫూర్తిగా నిలిచే అంశాలు ఈ బడ్జెట్ లో ఎన్నో ఉన్నాయని వివరించారు. దామాషా ప్రకారం బడ్జెట్ ను కేటాయించామని, సామాజిక రంగంలో ఆయా వర్గాల జనాభాకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయని స్పష్టం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగమించే విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని చెప్పారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను విస్మరించిందని విమర్శిం చారు. దేశంలో లక్షలాది మంది ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి కోత విధించిందని, తక్షణమే ఆ పథకానికి నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సంఘం నిధులను నేరుగా స్థానిక సంస్థలకు ఇవ్వడం పట్ల సీఎం కేసీఆర్‌కు కవిత కృతజ్ఞతలు తెలిపారు. అదానీపై కంపెనీలపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని, నిష్పక్షపాత దర్యాప్తు కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సోమవారం ఆమె శాసన మండలి ఆవరణలో మీడియాతో మాట్లాడారు. దేశంలో సంక్షోభిత పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదానీ సంస్థల షేర్ల విలువలు పడిపోతున్నా కూడా దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడబోదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించడం దారుణమని విమర్శించారు. అదానీతో పాటు ఎస్బీఐ, ఎల్ఐసీ వంటి సంస్థల షేర్ల విలువ గత నెల 23వ తేదీ నుంచి భారీగా పడిపోయాయని, దాంతో సామాన్యులకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. రూ. 3600 గా ఉన్న అదానీ షేర్ విలువ ఇప్పుడు దాదాపు రూ. 1400కు పడిపోయిందని గుర్తు చేశారు. దాదాపు రూ. 10 లక్షల కోట్ల మేర దేశ ప్రజల సంపద ఆవిరయితే అంతా బాగేనే ఉందని ఆర్థిక శాఖ మంత్రి ఎలా అంటారని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని అడిగారు. కాబట్టి ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాత దర్యాప్తు కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అదానీ వ్యవహారంపై ప్రజల ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ఉందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోదీ మద్ధతుతో అదానీ అపారమైన సంపదను కూడబెట్టిన విషయం ప్రపంచమంతా తెలుసునని అన్నారు. అదానీ వ్యవహారంపై ఎవ్వరు ప్రశ్నించినా అంతా బాగానే ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి, రిజర్వు బ్యాంకు చెబుతున్నారని చెప్పారు. ఏ ప్రభుత్వం మద్ధతుతో అదానీ రూ. 60 వేల కోట్ల నుంచి రూ. 10 లక్షల కోట్లకు వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారో అందరికి తెలుసన్నారు.

# సిద్దిపేట సిఐ శ్రీనివాస్‌పై సస్పెన్షన్

## ఉద్యోగంలో చేరిన 9 నెలలకే వేటు




సిద్ధిపేట,ఫిబ్రవరి6(ప్రజామంటలు): సిద్దిపేట జిల్లా చేర్యాల సిఐగా బాధ్యతలు చేపట్టిన 9 నెలల్లోనే సిఐ శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు పడింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను సస్పెండ్ చేస్తూ సిద్దిపేట సిపి ఉన్నతాధికారులు శ్వేత ఉత్తర్వులు జారీ చేశారు.కొద్దిరోజుల క్రితం చేర్యాల జడ్‌పిటిసి మల్లేశం హత్య జరిగిన రోజు సిఐ శ్రీనివాస్ అందుబాటులో లేరు.

అదే రోజు చేర్యాల పోలీస్ స్టేషన్ లో దాదాపు గంటన్నరకు పైగా సిఐ రాక కోసం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వేచి చూశారు. అయితే సిఐ ఎంతసేపటికి రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పని నిమిత్తం బయటకు వెళ్లారు అనుకున్న ఎమ్మెల్యే తరువాత ఆయన ఉన్నతాధికారుల అనుమతి లేకుండా తన సొంత పనుల కోసం బయటకు వెళ్లినట్లు తెలియడంతో మండిపడ్డారు. ఇదేనా సిఐ ప్రజలకు అందుబాటులో ఉండేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలకే ఇంతగా వేచి చేసే పరిస్థితి నెలకొన్నప్పుడు ఇక ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఘటన జరిగినప్పుడు సిఐ అందుబాటులో లేకపోవడంతో గతంలో ఓసారి ఉన్నతాధికారులు సిఐకు మెమో జారీ చేశారు.

అయినప్పటికీ సిఐ తన తీరు మార్చుకోలేదని ఎమ్మెల్యే అన్నారు. గత నెల 24న ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పొరుగు ప్రాంతానికి సిఐ వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో యాక్సిడెంట్ కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో సిఐ తీరు మార్చుకోకపోవడంతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

## ప్రజల కోసం పని చేయాలని

## జనగామ జెఏసి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో పూజ

**జనగామ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రం, నియోజకవర్గానికి కనీస వసతులు తీర్చుటకు తెలంగాణ బడ్జెట్ లో నిధులు తీసుకురావాలని ప్రజా ప్రతినిధులకు పూజా కార్యక్రమం నిర్వహించారు.




సోమవారం జనగామ చౌరస్తాలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎం.ఎల్.సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి , ఎం.పి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ప్రజల కోసం పని చేయాలని జనగామ జెఏసి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ తెలంగాణ బడ్జెట్ లో జనగామకి రావాల్సిన వాటికోసం పోరాడాలని కోరారు. జనగామకి బడ్జెట్ కేటాయింపులు తెలేకపోతే వచ్చే ఎన్నికలలో పోటీ చేసే అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు తుంగ కౌశిక్, వేంపటి అజయ్, భువన, దినేష్, రాజు, శ్రీకాంత్, శివ, సుకన్య, అంకిత పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**జనగామ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై పరిష్కారం కోసం విన్నవించుకునేందుకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించి దరఖాస్తుదారులకు తెలియపరచాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులపై జిల్లా అధికారులకు సూచనలు చేస్తూ తమ పరిధిలో లేని దరఖాస్తులకు పరిష్కారం దిశగా వారికి సూచనలు ఇవ్వాలని ఈ సోమవారం అధికంగా రెవెన్యూ శాఖకు చెందిన 30, కాగా, వివిధ డిపార్ట్మెంట్ల వారిగా మొత్తం (50) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్

**వేలేరు ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు జిల్లా ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నా రు. వ్యవసాయం, సాగునీరు, రైతు బంధు, రైతుభీమా లాంటి పథ కాలకు బడ్జెట్లో భారీ కేటాయిం పులు చేసినట్లు తెలిపారు. అలాగే ఇళ్లులేని పేదలకు రూ. 3 లక్షలు, విద్య, వైద్యం, దళిత అభ్యున్నతికి ప్రవేశపెట్టిన దళిత బంధు, ఐటీ పారిశ్రామిక రంగాలకు అనుకూలమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లకు ధన్యవాదాలు తెలిపారు.




## మన ఊరు మన బడి

## పనులను తొందరగా పూర్తి చేయాలి

**ఎంపీపీ జాజాల భీమేశ్వరి**

**ఇబ్రహీంపట్నం జనవరి 06 (ప్రజామంటలు):** మండలంలోని వివిధ గ్రామాలలో మన ఊరి మనబడి పథకం కింద మంజూరైన పాఠశాలల పనుల అభివృద్ధిపై గౌరవ



ఎమ్మెల్యే ఆదేశానుసారంగా ఎంపీపీ కార్యాలయంలో జాజాల భీమేశ్వరి ఎంపిపి సమీక్ష నిర్వహించారు. మన ఊరు మన బడి కింద మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో ని సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని కోరినారు. తెలంగాణా ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమము అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, ఎంపీడీవో కంఠం ప్రభు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## దామెరలో బిజెపి నాయకుల కార్యవర్గ సమావేశం

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హుస్నాబాద్ నియోజకవర్గ సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు, ఖానాపూర్ నియోజకవర్గ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్ ), నియోజకవర్గ డాక్టర్ సంతోష్, నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కో



కన్వీనర్ వేణుగోపాల్ రావు, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల కమిటీ బాద్యులు, వివిధ మోర్చాల మండల నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల శక్తి కేంద్ర ఇంఛార్జీలు, బూత్ కమిటీల బాద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో ఆకాశవాణి (ఎఫ్.ఎం.) కేంద్రం ఏర్పాటు చేయాలని

## ప్రజావాణిలో కవుల, కళాకారుల ఐక్యవేదిక వినతిపత్రం

**జనగామ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో ఆకాశవాణి (ఎఫ్ ఎం.) కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి సోమ వారం ప్రజావాణిలో కవులు కళాకారుల ఐక్యవేదిక వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కు అందజేసిన వినతిపత్రంలో కవులకు, కళాకారులకు కొదువలేనిది, పోరాటాల పురిటిగడ్డ, చైతన్యానికి మారు పేరైన జనగామ జిల్లాలో ఆకాశవాణి ఎఫ్.ఎం రేడియో స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యా, వాణిజ్య, వ్యాపార, కళా, సాహిత్య రంగాలలో నిరంతరం బాసిల్లుతున్న ఈ జిల్లాలో ఆకాశవాణి ఏర్పాటు అన్ని వర్గాల వారికి ప్రయోజనకరమని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఔత్సాహిక కళాకారులకు ఉపయోగకరమని, జానపద కళల పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథ కాలు ప్రచారంలో అద్భుతమైన ప్రసార సాధనంగా ఆకా శవాణి మారుతుందని వివరించారు. ప్రాయోజిత కార్య క్రమాలు ప్రసారాలతో వ్యాపార, వాణిజ్య సంస్థలకు లాభదా యకం చేకూర్చుతుందని తెలిపారు. 12 మండలాలు 60 కిలోమీటర్లు విస్తరించి ఉన్న ఈ జిల్లా పరిధి ఎఫ్.ఎం ప్రసార తరంగాలు చేరడానికి సరిపోతుందని తెలిపారు. చిన్నారులు, విద్యార్థులు, రైతులు, యువకులు, కళా,సాహిత్య కార్య క్రమాలు ప్రసారంతో విజ్ఞానం, వినోదం వికసిస్తుందని, మనకీ బాత్ కార్యక్రమంతో ప్రధానమంత్రి మోడీ రేడియో కార్యక్రమాలకు ఇస్తున్న ప్రాదాన్యత గమనిస్తున్నామని, ఈ రేడియో ప్రసారానికి విశేష ఆదరణ వస్తుందని వివరించారు. సాంకేతికంగా అభివృద్ధి చెందిన నేపథ్యంలో స్మార్ట్ ఫోన్ అందరికి అందుబాటులోకి వచ్చిందని, ప్రతి స్మార్ట్ ఫోన్ లో ఎఫ్.ఎం. యాప్ను కంపెనీలు తయారీలోనే అంతర్భాగం చేశారని, ఇక ప్రతి ఒకరు ఏఫ్.ఎం. కార్యక్రమాలు వినే సౌలభ్యం ఉందని వివరించారు. ఇంతటి ప్రయోజనాలు ఇమిడి ఉన్న ఆకాశవాణి కేంద్రాన్ని జనగామ జిల్లాలో ఏర్పాటు చేయమని తొలి కలెక్టర్ శ్రీ దేవసేన కి, మరో కలెక్టర్, నిఖిలకి వినతి పత్రాలు సమర్పించిన ఇంతవరకు ఏర్పాటు విషయ ంలో అడుగులు పడలేదని, కార్యరూపం



దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి జనగామ జిల్లాలో ఆకాశవాణి ఎఫ్ఎం రేడియో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో వేదిక కన్వీనర్ జి. కృష్ణ (జి. వై. గిరి ఫౌండేషన్), అయిలా సోమనర్సింహచారి (జనగామ రచయితల సంఘం), సాంబరాజు యాదగిరి, (తెలంగాణ సాహితీ), చరిత్రకారులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, పెట్లోజు సోమేశ్వ రాచారి (కవి హృదయం సాహిత్య వేదిక), గుగ్గిల నర్సయ్య (సాంస్కృతిక సేన), లగిశెట్టి ప్రభాకర్ (శ్రీశ్రీ కళావేదిక), చిలుమోజు సాయికిరణ్, (సాయికిరణ్ మ్యూ జికల్), మసురం రాజేంద్రప్రసాద్ ( పుల్లయ్య కళానిలయం), రాగల్ల (డప్పు) నరేష్, (తెలంగాణ కళా కారుల సమాఖ్య) తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలం

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంకటరెడ్డి**

**జగిత్యాల ఫిబ్రవరి 07 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో అదా నీ గ్రూప్ కోట్లకు పడుగెత్తిందని అన్నారు. అదేవిధం గా ఆ గ్రూప్ షేర్లు పడిపోవడంతో కోట్లాది రూపాయల ప్రజల సొత్తు ఆవిరి అయిపోయిందని అన్నారు .కోట్లాది రూపాయలు కార్పొరేట్ శక్తులకు రుణమాఫీ చేస్తున్న కేంద్రం కనీసం పేద రైతుల రుణాల మాఫీ చేయకపోవడం దురదృష్టం అని అన్నారు. కనీస సౌకర్యాల అవసరాలు తీర్చడం గూర్చి బడ్జెట్లో అవకాశం లేకపోయిందని అన్నారు. అదా నీ గ్రూప్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు బడ్జెట్ పెంచలేకపోయారని దుయ్యబట్టారు. పక్కా ఇల్లు నిర్మిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం స్థలమున్నవారికి మూడు లక్షల ఇస్తామని అనడం సరి కాదని అన్నారు. కనీసం పెరిగిన ధరలకు అనుగుణంగా ఐదు లక్షల రూపాయలు ఇండ్ల నిర్మాణానికి ఇవ్వాలని ఆయన డిమాండ్



చేశారు. పోటు భూముల సమస్య త్వరితంగా పరిష్కరించాలని, అదేవిధంగా ధరణిలోని లొసుగులు తొలగించాలని అన్నారు. దళిత బంధు దళితుల్లో నిరుపేదలకు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్నం సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎండి ముక్రం తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**చొప్పదండి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు ముద్దం కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్ మాట్లాడితు, రాష్ట్ర బడ్జెట్ లో దళిత బంద్ కోసం 17700 కోట్లు కేటాయించి సందర్భన్ని పురస్కరించుకొని దళితుల అభ్యునతికి కృషి చేసిన కెసిఆర్ గారికి, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కు, వినోద్ కుమార్కు, జిల్లా మంత్రి గంగుల కమలాకర్ కు, స్థానిక శాసనసభ్యులు సుంకే రవి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఆర్నకొండ ఎంపీటీసీ గొల్ల సునంద-గట్టయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఫాషా, మున్సిపాలిటీ కౌన్సెలర్స్ కొత్తూరి మహేష్,దండే జాముని-కృష్ణ,నాలుమచు జ్యోతి-రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్వి పట్టణ శాఖ అధ్యక్షులు నరేష్ రావణ్, మాజీ సర్పంచ్ తోడేటి దేవిడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జహీర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీసావేణి



రాజశేఖర్, యశోద రాజయ్య, వార్డ్ సభ్యులు గసికంటి సోని-కుమార్, కొలిపాక ప్రశాంత్, నాయకులు జాడి చంద్రయ్య, దీకొండ కుమార్, కనకం శ్రీనివాస్,భక్తు విజయ్ కుమార్, దీకొండ రమేష్ మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

## పనులను వెంటనే ప్రారంభించాలి

**మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా**

**మెట్ పల్లి ఫిబ్రవరి 06( ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మర్కజి ఇంతేజామీ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణ స్థలాన్ని కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు ఆయన మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణానికి గత నెల 28వ తేదీన ఎమ్మెల్యే భూమి పూజ చేశారని గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు అగ్రిమెంట్ ఫైల్ ముందుకు కదల్లేదని తెలిపారు. నూతన భవనం లేకపోవడంతో పాఠశాలలో ఒక పూట కొంతమంది విద్యార్థులకు మరో పూట మరి కొంతమంది విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నో రోజులుగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న భవన నిర్మాణం విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. భవన నిర్మాణానికి ఇప్పటికైనా మోక్షం లభిస్తుందా లేదా అని ప్రశ్నించారు. అధికారులు ముస్లిం మైనార్టీల పట్ల ఉన్న వివక్షను వీడి సకాలంలో భవన నిర్మాణాలను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థుల భవిష్యత్తు



కోసం నిరాహార దీక్ష చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమములో మర్కజి ఇంతేజామీ ఇస్లామియా కమిటీ. నాయకులు మహమ్మద్ షకీల్, ఫారుక్ అలీ మిర్జా బేగ్, షేక్ సాదక్ హుస్సేన్, అబ్దుల్ నయుం, హఫీజ్ జాహెద్, మహమ్మద్ తోఫిక్, మహమ్మద్ తామీజుద్దీన్, అబ్దుల్ జావిద్, మహమ్మద్ అజహార్, మహమ్మద్ సమీయుద్దీన్.మసూద్ అలీ. మహమ్మద్ ముకిమ్, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ షాకీర్, మహమ్మద్ అఫ్రోజ్, అబ్దుల్ కలీం, మహమ్మద్ సోహెల్, సమీర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లతా, మంద మకరంద, ఆర్డీవోలు మాధురి, వినోద్ కుమార్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.



## పెన్సిల్‌తో అద్భుత చిత్రాలు గీస్తున్న ప్రశాంతి

**జనగామ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** చిత్రకారులు క్యాన్వాస్ రంగులు బ్రష్ లతో అద్భుత చిత్రాలు ఆవిష్కరిస్తారు. కానీ పెన్సిల్, పెన్ను వాడుతూ అద్భుత చిత్రాలు రూపకల్పన చేయడంలో మేటి అనిపించుకుంటున్న చిత్రకారిని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేటకు చెందిన బండ సత్యలక్ష్మి, రాజు పుత్రిక ప్రశాంతి. ప్రస్తుతం బండి ప్రశాంతి జనగామ ఏకశిల బి.ఇడి కాలేజిలో ప్రథమ సంవత్సరం చదువుతూ చారుకోల్ మీడియాలో అద్భుత చిత్రాలు గీస్తూ అందరి మన్ననలు పొందుతుంది. బ్లాక్, వైట్ ఫోటోల మాదిరిగా భ్రాంతి కలిగించేలా చిత్రీకరించడం వీరికి ఉన్న ప్రత్యేక శైలి. పుల్లయ్య కళానిలయం జనగామ ద్వారా జాతీయస్థాయి చిత్రకళా ప్రదర్శనలో బహుమతి పొందడం విశేషం. జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఫుల్లా దేశాయ్ నుండి ఈ జాతీయ స్థాయి అవార్డ్ అందుకోవడం ఎంతో గర్వకారణం. ఈ కార్యక్రమంలో పుల్లయ్య కళా నిలయం కార్యదర్శి మసురం రాజేంద్ర ప్రసాద్, బి.ఇడి. కాలేజ్ అధ్యాపకులు ఆర్. రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.



**రోడ్డ మధు జయంతి సందర్భంగా జ్ఞాపకార్థం వారి కుమార్తె రోడ్డ సౌమ్య జనగామ లోని అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాల్లో 10 మంది నిరుపేద కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు అందించారు. పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు తిప్పారపు విజయ్, నల్ల వినోద్, అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు రోడ్డ కిట్టు, బింగి నరసింహులు.**



## ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన ఎంపీపీ జాజాల భీమేశ్వరి

**ఇబ్రహీంపట్నం జనవరి 06 (ప్రజామంటలు):** మండలంలోని ఏర్దండి గ్రామంలో బట్టు రమేష్ రైతుకు సంబంధించిన 2.16 గు.ల భూమిలో 137 పామ్ ఆయిల్ మొక్కలను ఎంపీపీ జాజాల భీమేశ్వరి మొక్కలు నాటి ప్రారంభించినారు. తెలంగాణ ప్రభుత్వము ఆయిల్ ఫామ్ రైతులకు ఒక ఎకరంనకు 4200 చొప్పున నాలుగు సంవత్సరాలు డబ్బు చెల్లిస్తుందని ,రైతులకు ఈ ఆయిల్ ఫామ్ పంట చాలా లాభ దాయకమని అన్నారు. రైతులు కూడా ఈ పంటను సాగు చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ కల్లెడ లక్ష్మణ గంగాధర్, ఎంపీటీసీ బాసెట్టి రాధా గణేష్ ఉపసర్పంచ్ బట్టు రాజశేఖర్ ఉద్యానవన అధికారి రమేష్, గ్రామ కార్యదర్శి మనోజ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## డైనింగ్ హాల్ పనులకు పునాది రాయి

**మన ఊరు-మనబడిలో భాగంగా మరమ్మత్తులు**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల డైనింగ్ హాలు నిర్మాణానికి సర్పంచ్ పొన్నాల హేమలత మధుసూదన్ రెడ్డి పునాదిరాయి వేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ హాజరయ్యారు. అనంతరం శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదులను టాయిలెట్లను కూల్చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరాదరణకు గురైన ప్రభుత్వ పాఠశాలలు నేడు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని సదుపాయాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, అధ్యాపకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పరిపాలన దక్షతకు ల

## పరిపూర్ణ నిదర్శనమే నేటి బడ్జెట్

**ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు**

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత**

**జగిత్యాల ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ పరిపాలన దక్షత, ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా తెలంగాణ 2023-24 ఆర్థిక బడ్జెట్ ఉందన్నారు జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత. బడ్జెట్‌పై ఆమె మాట్లాడుతూ%%. వారం రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు, తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌కు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, బీసీ, మైనార్టీ, మహిళ శిశు సంక్షేమ శాఖలకు అత్యల్పంగా నిధులు కేటాయిస్తే, అందుకు భిన్నంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆ వర్గాలకు పెద్ద పీఠ వేస్తూ సింహభాగం నిధులు కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నివర్గాలకు మేలు చేసేలా బడ్జెట్‌ను రూపొందింపజేసిన సీఎం కేసీఆర్‌కు అన్నివర్గాల ప్రజలు రుణపడి ఉంటారన్నారు.



## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా

## ప్రభుత్వ సంస్థలు కాపాడాలంటు కాంగ్రెస్ అధ్వర్యంలో ర్యాలీ

**ప్రధాన మంత్రి దిష్టి బొమ్మ దహనం**

**జగిత్యాల ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ నుండి ఎల్ ఐ సి కార్యాలయం వరకు ర్యాలీ కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం మాట్లాడుతూ, లాభాల్లో నీ సంస్థలను మోడీ తన స్నేహితుడు ఆదానికి కట్టబెడుతూన్నారనీ, పార్లమెంటులో దేవ్య ఆర్థిక వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చిన అదానీ గురించి చర్చించడానికి సమయం ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి అని ప్రశ్నించారు. మోడీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పటి నుండి అదానీ వేలకోట్లు సంపాదించారని, ప్రధాన మంత్రి మోడీ పాలనలో మూడేళ్లలోనే అదానీ 100 బిలియన్ డాలర్లు సంపాదించారని ప్రశ్నించారు. కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, పిసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి మోయిజొద్దిన్, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్ రెడ్డి, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, పులి రాము, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు మైనారిటీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మన్సూర్, పట్టణ అధ్యక్షుడు నేహాల్, నక్క జీవన్, రజనీ కాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.

# గిరిజన బాలుర కళాశాల హాస్టల్ సమస్యను పరిష్కరించాలి

**జనగామ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జనగామ ధర్మకంచలోని గిరిజన బాలుర కళాశాల హాస్టల్ ను సోమవారం సందర్శించారు. మెనూ ప్రకారం పాటించడం లేదని, బాత్రూమ్స్ శుభ్రత, బాత్రూం కు సరిగా డోర్లు ఫ్యాన్లు లైట్స్ లేక సమస్యలతో కూడుకున్న గిరిజన బాలుర కళాశాల హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అజ్మీరా సురేష్, నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు తేజావత్ గణేష్ నాయక్, రాంప్రసాద్ నరేష్, అజ్మీర భరత్, శ్రీకాంత్, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**మెట్ పల్లి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** మెట్ పల్లి ఎల్ఐసి ఆఫీస్ కార్యాలయం ముందు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని కోట్లు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన ఎఐసిసి పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.... ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుపరం చేస్తూ ఎల్ఐసి, ఎస్.బి.ఐ లాంటి బ్యాంకుల ద్వారా లక్షల కోట్ల రుణాలు మోడీ అదానికి కట్టబెట్టారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోట్ల రూపాయల ఎగవేతదారులకు అండగా నిలుస్తున్నారని హిండెన్ బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ అదానికి ఏ విధంగా మద్దతు ఇస్తున్నారో అదానీని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారో క్రోనీ క్యాపిటల్ అంటే విన్నాము. ఇటీవల ఎల్ఐసి యొక్క నిధులు 77 వేల కోట్ల రూపాయలను అదానీ కి షేర్ల రూపంలో కట్టబెట్టినారు. అదేవిధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి వేల కోట్ల రూపాయలను అదానీకి ధారాదత్తం చేసినారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, ఇల్లేందుల రాజు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందె మారుతి, నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జరపు శ్రీనివాస్, ఆఫీజ్, జి. క్రాంతి, అల్లూరి సుకుమార్ రెడ్డి, పుల్లా రాజా గౌడ్, షకీల్ భాయ్, రంగు అశోక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యాసామర్థ్యాల పెంపుదలకు తొలిమెట్టు

**బోధనాభ్యసన విజయానికి టిఎల్ఎం ఉపయోగం**

**అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్**

**వేలేరు ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** విద్యాసామర్థ్యాల పెంపుదలకు తొలిమెట్టు, బోధనాభ్యసన విజయానికి టిఎల్ఎం ఉపయోగ పడుతుందని, తొలిమెట్టు విజయవంతానికి, బోధనాభ్యసన విజయానికి ప్రతి టీచర్ టిఎల్ఎం ఉపయోగించాలని హన్మకొండ జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి టీచర్ బడిబయట పిల్లలు, డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని తెలిపారు. మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పీచర ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం హెచ్ఎం నవీన్ కుమార్ అధ్యక్షతన సోమవారం తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం హున్యానాయక్, ఆర్పి ఎన్ ప్రవీణ్ కుమార్, సుమన్ బాబు, నాగజ్యోతి, సిఆర్పి వెంకటేశ్, కాంప్లెక్స్ లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**కేజీబీవీని సందర్శించిన ఏఎంఓ శ్రీనివాస్**

మండలంలోని కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయాన్ని ఏఎంఓ శ్రీనివాస్ సంధర్శించి, పర్యవేక్షించారు. ఎస్ఓ స్రవంతి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేసారు. విద్యాభ్యసన, విద్యార్థులకు అవసరమయ్యే అన్నీ విషయాలలో నిబంధనలమేరకు నాణ్యత పాటించాలని తెలిపారు. పదవతరగతి విద్యార్థులు 10 జిపిఏ సాధించే విదంగా కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో సిఆర్పీ మొగిలిచెర్ల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత బావిగడ్డ మొరాన్ని ఇంటి నిర్మాణానికి వాడుకుంటే నేరమా?

**పత్రికల పేరుతో బెదిరింపు**

**బాధితుని నుండి 600 తీసుకున్న వైనం**

**కాళ్లు మొక్కిన కనికరించకుండ ట్రాక్టర్ సీజ్ చేస్తామని బెదిరింపులు**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణానికి తన సొంత వ్యవసాయ బావి గడ్డ మొరం ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులు వారి పత్రిక పేరు చెప్పి బెదిరించి 600 తీసుకున్నారు. అంతేగాక కాళ్లు మొక్కిన కనికరించకుండా ట్రాక్టర్లు సీజ్ అవుతాయని బెదిరింపులకు పాల్పడిన సంఘటన ఇటీవల గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, తన సొంత వ్యవసాయ భూమిలో గల బావి గడ్డ నుండి తన ఇంటి నిర్మాణానికి మొరం తరలిస్తుండగా రెండు పత్రికల పేరుతో ఇద్దరు వ్యక్తులు వచ్చి బెదిరింపులకు పాల్పడినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. దినసరి కూలీలుగా భార్యాభర్తలు పనిచేస్తూ కాయకష్టంతో కాలం వెళ్లదీస్తున్న సందర్భంలో వారి బాధ వర్ణనాతీతం. బాధితుడి తల్లిదండ్రులు కూడా 70 సంవత్సరాల పైన ఉండి ప్రతిరోజు దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. ఆ వృద్ధురాలితో పాటు చుట్టుపక్కల ఉన్నవారు కూడా బతిమిలాడిన వినిపించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.



ఇబ్రహీంపట్నం మండల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్

# రన్నింగ్ శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని కలగచేస్తుంది

**సీ.ఐ. ఎర్రోళ్ల కిరణ్**

**అక్కన్నపేట్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో కట్కూర్, దుబ్బ తండా మరియు చాప తండా గ్రామ పంచాయతీలు మరియు విద్యావంతుల వేదిక కట్కూర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 6 గంటలకు స్థానిక ప్రాథమిక పాఠశాల నుండి దుబ్బ తండా ఎక్స్ రోడ్డు వరకు తిరిగి ప్రాథమిక పాఠశాల కట్కూర్ కు ఐదు కిలోమీటర్ల రన్నింగ్ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎర్రోళ్ల కిరణ్ హాజరై జెండా ఊపి పోటీని ప్రారంభించారు. పోటీలో గెలుపొందిన యువతి, యువకులకు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందనలు తెలియజేశారు. రన్నింగ్ వలన శారీరక దృఢత్వం మరియు మానసిక ఉల్లాసము కలుగునని తద్వారా పిల్లలు అన్ని పోటీ రంగాలలో ముందుంటారని సందేశం ఇచ్చారు. తదుపరి అక్కన్నపేట మండలం సబ్ ఇన్స్పెక్టర్ తాంద్ర వివేక్ మాట్లాడుతూ.... ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువత పెడదారిన పోకుండా సన్మార్గంలో పయనిస్తారని పేర్కొన్నారు. కట్కూర్ మరియు దుబ్బ తండ గ్రామ సర్పంచులు జిల్లెల్ల అశోక్ రెడ్డి, మాలోతు రాజు నాయక్, వార్డ్ ఉపసర్పంచ్ బొల్లి శ్రీనివాస్, వార్డు మెంబర్ కొడ ముంజ సులోచన బాల్రాజు మరియు విద్యా వంతుల వేదిక పక్షాన మహిళా ఉపాధ్యక్షురాలు, రిటైర్డ్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం మరియు సింగల్ విండో డైరెక్టర్ కేసిరెడ్డి శశికళ, వైస్ ప్రెసిడెంట్ భూపతి ముకుంద రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు జిల్లెల్ల నారాయణరెడ్డి సౌజన్యంతో పిల్లలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూపతి సుధేష్ణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు పంజా



రాజమల్లు, వ్యాయామ ఉపాధ్యాయులు జంగపల్లి వెంకట నరసయ్య, భూక్య తిరుపతి నాయక్, వార్డు మెంబర్లు బొజ్జ శ్రీనివాస్, గంగరబోయిన శ్రీలత గొల్లెన రాజు, ఉల్లెంగల రాజు, కూచన సత్యం, జెట్టి సాంబరాజు, గంగరబోయిన సమ్మయ్య, భూపతి లింగారెడ్డి, భూపతి బాల్రెడ్డి తదితర పెద్దలు పాల్గొన్నారు. విజేతలుగా పురుషుల విభాగం నుండి మొదటి స్థానం చొప్పరి శ్రీకాంత్ రెండవ బహుమతి నందారం సంపత్ మూడవ స్థానం గుగులోతు ప్రవీణ్...

**మహిళల విభాగం:** మొదటి స్థానం అల్లాడి మంగా రెండవ స్థానం ఎనగందుల అంజన సౌమ్య మూడవ స్థానం మాటూరి అక్షిత మరియు కన్సోలేషన్ టి. అక్షిత పొందారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కొత్త బడ్జెట్

**కేటీఆర్, హరీష్ రావులకు అభినందనలు తెలిపిన**

**జి. రాజేశం గౌడ్**

**హైదరాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని హరీష్ రావు, మంత్రి కేటిఆర్ లను కలిసి అభినందనలు తెలిపిన మాజీ మంత్రి, ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ జి రాజేశం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2,90,396 కోట్ల ఈ బడ్జెట్ ప్రజలందరి ఆశలు, ఆశయాలను పూర్తి స్థాయిలో నెరవేర్చేదిగా ఉందని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు సుపరిపాలన అందిస్తున్నారని చెప్పడానికి ఈ బడ్జెట్ ఉదాహరణ అని రాజేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి మరోసారి పెద్దపీట వేసిందని,ఇందులో భాగంగానే ఎస్సీల సంక్షేమానికి రూ. 36,750 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.15,233కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.6,229 కోట్లు, మైనారిటీల సంక్షేమానికి రూ. 2,200 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి రూ.2,131 కోట్లు,



ఆసరా పింఛన్లకు రూ.12,000 కోట్లు, కల్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ పథకానికి రూ.3,210 కోట్లు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సుస్థిర రాజకీయ, పాలనా వ్యవస్థ కొనసాగుతుండడంతో దేశ విదేశాల నుంచి తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి వస్తున్నాయని చెప్పారు. కేసీఆర్ ఆలోచనలు, దూరదృష్టి, పక్కా ప్రణాళికలు, అకుంఠిత దీక్షాదక్షతలతో తెలంగాణలో జల, విద్యుత్, హరిత, శ్వేత, నీలి, గులాబీ, ఐటీ, ఫార్మా, మెడికల్, టూరిజం, పారిశ్రామిక విప్లవాలు వచ్చాయని గౌడ్ వివరించారు. ఈ బడ్జెట్ రైతన్నలు, నేతన్నలు, గీతన్నలు, విద్యార్థులు, యువత, మహిళలు, దివ్యాంగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందని రాజేశం గౌడ్ ప్రశంసించారు.

# ట్రస్మా హసన్ పర్తి డివిజన్ అధ్యక్షులుగా ఆకుతోట శాంతారామ్ కర్ణ

**ప్రధాన కార్యదర్శిగా దేవేందర్ రావు**

**ట్రెజరర్ గా సుధీర్ రావు**

**భీమదేవరపల్లి/ హసన్ పర్తి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** మండలంలోని హసన్పర్తి ఎస్.పి.ఆర్. స్కూల్ లో జరిగిన తెలంగాణ స్టేట్ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మూడవ సర్వసభ్య సమావేశము జరిగినది. ఈ సమావేశంలో డివిజన్ ఎన్నికలు రెండు సంవత్సరాల కాల పరిమితికి (2023 – 2025) నిర్వహించారు. ఈ ఎన్నికలకు ముఖ్య పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు రమేష్ రావు, ప్రధాన కార్యదర్శి టామీ, ట్రెజరర్ జ్ఞానేశ్వర్రావు హాజరయ్యారు. హసన్ పర్తి ట్రస్మా డివిజన్ లో హసన్ పర్తి, కమలాపూర్, ఎల్కతుర్తి , భీమదేవరపల్లి మండలాల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. హసన్ పర్తి డివిజన్ అధ్యక్షులుగా ఆకుతోట శాంతారాం కర్ణ (రాంబాబు), సుజాత విద్యానికేతన్, ప్రధాన కార్యదర్శిగా తూముల దేవేందర్ రావు కేరళ మోడల్ హై స్కూల్, కోశాధికారిగా ఎన్. సుదీర్ కుమార్ విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్, ఉపాధ్యక్షులుగా బేరే యాదగిరి న్యూ మోడల్ స్కూల్, సహాయ కార్యదర్శిగా దూడ రమేష్ శ్రీ చైతన్య హై స్కూల్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సాంబయ్య కెరీర్ మోడల్ స్కూల్, వి. చంద్రమోహన్ శివాని స్కూల్, టి. కుమార్ గౌడ్, ఆల్టిట్యూడ్ హై స్కూల్, హసన్ పర్తి డివిజన్ చీఫ్ అడ్వైజర్ గా గౌరీశెట్టి జగన్మోహన్ ఎస్పిఆర్ స్కూల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు వివి రమణారెడ్డి, ప్రభు కుమార్, గట్టయ్య, తిరుపతి యాదవ్, రాజు, ప్రభాకర్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# ప్రభుత్వ రంగ సంస్థల, బ్యాంకుల ద్వారా అదానికి లక్షల కోట్లు దోచిపెట్టిన మోడీ

**డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**కరీంనగర్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఎల్ఐసి, ఎస్బిఐ, ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులను బలవంతంగా అదానీ గ్రూప్లో పెట్టుబడి పెట్టేలా చేసి, గడిచిన కొన్ని రోజుల్లో 39 కోట్ల మంది పాలసీ హోల్డర్లు, ఎల్.ఐ.సి. పెట్టుబడిదారులు 33,060 కోట్లు నష్టపోయేలా చేసిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. భారతీయ బ్యాంకులకు అదానీ గ్రూప్ సుమారు 80,000 కోట్లు బకాయి పడిందని హిండెన్బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ ద్వారా స్పష్టమైందని, ఈ విధమైన బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఎఐసిసి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా, కరీంనగర్ ఎల్ఐసి ప్రధాన కార్యాలయ సంస్థ ఎదుట జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ%ా%. హిండెన్ బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ అదానికి ఏ విధంగా మద్దతు ఇస్తున్నారో అదానీని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారో క్రోనీ క్యాపిటల్ అంటే విన్నాము కానీ ఇంత ఘోరంగా అదానీని తన భుజాలపై వేసుకుని, రాక్ వెల్ అనే సంస్థ ఏ విధంగా అందల మెక్కిందో ఇప్పుడు నరేంద్ర మోడీ అదానీకి ఏ విధంగా సహకరిస్తున్నారో ప్రపంచానికి తెలిసిపోయిందని, నరేంద్ర మోడీ ఈ దేశంలోని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసి కార్పోరేట్లకు అప్పచెబుతున్నారని అన్నారు. నిరసన కార్యక్రమంలో నగర



కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నాయకులు, మేనేని రోహిత్ రావు, శ్రావణ్ నాయక్, వెన్న రాజ మల్లయ్య, కల్వల రామచందర్, మల్యాల సుజిత్ కుమార్, నాగి శేఖర్, బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, ఏండి చాంద్, దన్న సింగ్, గడ్డం శ్రీనివాస్, ఇన్నారెడ్డి, రోళ్ళ సతీష్, నాగరాజు, మొసర్ల రామ్ రెడ్డి, గుర్రం వాసు, నాగుల సతీష్, కుంభాల రాజ్ కుమార్, జీడి రమేష్, ఎస్.డి. అజ్మత్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, దేవేందర్, ఆశ్రఫ్, వంశీ, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మల జాతర, రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, జెడ్పీటీసీ బాదినేని రాజేందర్. పాల్గొన్న సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు మహేష్ తదితరులు



# ప్రజల సమస్యలపట్ల తక్షణమే స్పందించాలి.

**జిల్లా ఎస్పీ భాస్కర్**

**మెట్ పల్లి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ప్రజలు పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటే పోలీసులు, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ భాస్కర్ సూచించారు. సోమవారం మెట్పల్లి పోలీస్ స్టేషన్కు వచ్చిన సందర్భంగా పోలీస్ స్టేషన్ కార్యాలయం, రిసెప్షన్ సెంటర్, సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నేరాల విషయంపై సమీక్షించానని, మహిళలు చిన్నపిల్లల పట్ల సున్నితమైన నేరాల విషయంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ పని చేస్తున్నాయన్నారు. మహిళలు, పిల్లలకు సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే 100కు డయల్ చెయ్యాలని ఎస్పీ భాస్కర్ అన్నారు. పోలీసులున్నది మీకోసమే అని. మీ రక్షణ కోసమే పోలీసులున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడైన అసాంఘిక కార్యకలాపాలు జరిగినా అనుమానాస్పదంగా ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకున్నా, ఉన్న ప్లేట్లను తొలగించినా చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లా ప్రశాంతంగా ఉండడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు శ్యామ్రాజ్. మన్మదరావులున్నారు.




# దళిత బంధు ద్వారా దళితుల ఆర్థిక అభివృద్ధి

**బీఆర్ఎస్ యువ నాయకుడు వొడితల ఇంద్రనీల్**

**హుస్నాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం దళితుల అభున్నతి కోసం ఏర్పాటు చేసిన దళిత బందులో యూనిట్ ని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్నతో పాటు బీఆర్ఎస్ యువ నాయకుడు వొడితల ఇంద్రనీల్ పరిశీలించారు. హుస్నాబాద్ పట్టణానిక చెందిన సిరిసిల్ల మైసమ్మ అనే మహిళకు దళిత బంధు యూనిట్ మంజూరు అయ్యింది. ఈ యూనిట్ ద్వారా అక్షయ గ్రాండ్ అనే హోటల్ ను ఏర్పాటు చేశారు. అనంతరం ఇంద్ర నీల్ మాట్లాడుతూ...దళితుల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారు. దళిత బంధు పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబాన్ని ఆర్థిక అభివృద్ధి చేయడమే లక్ష్యం. ఒక్క యూనిట్ కి 10 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. అంబేద్కర్ ఆశయాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారు. దళితులు ఈ పథకం ద్వారా స్వయంగా వారే యజమానులుగా మారుతారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళిత బంధు అమలవుతుంది.



# శామీర్ పేట చెరువులో వ్యక్తి గల్లంతు

**రాత్రి వరకు లభ్యంకాని వ్యక్తి ఆచూకి**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 06 ( ప్రజామంటలు):** చేపలు పట్టేందుకు స్నేహితులతో కలసి వెళ్ళిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి గల్లంతైన ఉదంతం ఇది. కాలనీ వాసుల కథనం ప్రకారం వివరాలు ఇవి. బన్సీలాల్ పేట డివిజన్ జయప్రకాశ్ నగర్ కు చెందిన జహాంగీర్ (46 ) అనే వ్యక్తి సోమవారం అదే కాలనీకి చెందిన మరో ఐదుగురితో కలసి మొత్తం ఆరుగురు శామీర్ పేట చెరువుకు చేపలు పట్టేందుకు వెళ్లారు. మద్యాహ్నం సమయంలో గాలం వేసిన వీరికి చేప చిక్కడంతో దానిని తీయడానికి జహాంగీర్ చెరువులోకి దిగగా, లోతు ఎక్కువగా ఉండటంతో నీటి లో మునిగిపోయాడు. ఒడ్డున ఉన్న స్నేహితులు కాపాడానికి ప్రయత్నించగా సాధ్యం కాలేదు. రాత్రి వరకు వెతికినా జహాంగీర్ ఆచూకి లభ్యం కాలేదు. బాధితులు శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం తిరిగి గాలింపు చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు ముక్క శ్రీనివాస్ తెలిపారు. జహాంగీర్ కు ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్ళు ఉన్నట్లు తెలిపారు.



మల్లాపూర్ మండలం గుండంపల్లిలో ఎమ్మెల్యే విద్యసాగర్ రావ్ చేతుల మీదుగ చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ. పాల్గొన్న మండల అధ్యక్షులు బండపెల్లి నర్సయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మి రాజం, జంబుక రమేష్, దేవరాజం, గుండంపల్లి రజక సంగం అధ్యక్షుడు జంబుక మల్లయ్య, చిన్న సాయబు, తదితరులు



# వీరభద్ర ఆలయ ఈవో కిషన్ రావును సన్మానించిన మొగిలిపాలెం రాంబాబు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ కార్యనిర్వా ణాధికారి పి. కిషన్ రావును ముఖ్యఅర్చకులు మొగిలి పాలెం రాంబాబు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తన పదోన్నతికి ఉన్నతాధికారులకు సిఫారసు చేసి ముఖ్యఅర్చకునిగా పదోన్నతికి కృషి చేసిన ఈవో కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాలక మండలి అధ్యక్షులు మాడిశెట్టి కుమారస్వామి, ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, జొడుముంతల రమేష్, పెండెం రాము, మాదుగుల సంపత్ ముఖ్య అర్చకునిగా పదోన్నతి పొందిన మొగిలిపాలెం రాంబాబును ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.



# అంబేద్కర్ భవనం ముందు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

భీమదేవరపల్లి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు): తెలంగాణ అంబేద్కర్ సంఘం గాంధీనగర్ గ్రామశాఖ తాళ్లపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం మాణిక్యాపూర్, గాంధీనగర్ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ భవనం ముందు నిలబెట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం హాజరయ్యారు. ప్రతి గ్రామములో ఆ మహనీయుని ఆలోచన విధానాన్ని ఆచరించే విధంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు అంబాల ఆనందం, రాష్ట్ర కమిటీ సభ్యులు మేకల చేరాలు, తూముల శ్రీకాంత్, ఆర్య రాజు, అశోక్, జగన్మోహన్, కుమార్, చిరంజీవి, పవన్, రాజు, ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సిపి ఎల్. సుబ్బారాయుడ కు శుభాకాంక్షలు

**చిగురుమామిడి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సిపి ఎల్. సుబ్బా రాయుడు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య ఆధ్వర్యంలో నూతన పోలీస్ కమిషనర్ ఎల్ .సుబ్బారాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఏవైయఎస్ కరీంనగర్ జిల్లామహిళా అధ్యక్షురాలు సుంచు లత శ్రీ, ఏఐఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్ , కనుకం విద్యాసాగర్,నాయకులు గడ్డం అనిల్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు పారునంది జలపతి, మహిళా అధ్యక్షురాలు కుంబాల లత, శంకరపట్నం మండల అధ్యక్షులు గొట్టే అర్జున్, ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, గోదారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు డబుల్ బెడ్స్ రూమ్స్ ఇవ్వాలి

### సీపీఐ (ఎం) జిల్లా ప్రజాసంఘాల కన్వీనర్ తిరుపతి నాయక్

**జగిత్యాల ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా ప్రజాసంఘాల కన్వీనర్ జి. తిరుపతి నాయక్ మాట్లాడుతూ.... అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు డబుల్ రూమ్స్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వైఖరి అనుసరిస్తుందన్నారు. ఇళ్ల స్థలం ఉన్నవారికి నిర్మాణం కొరకు 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని, పేద ప్రజలకు నూతనంగా రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. వికలాంగుల పింఛన్, వితంతు పింఛన్ మరియు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలన్నారు. రైతుల విషయంలో పక్షపాతంగా వ్యవహరించి కార్పొరేట్ శక్తులకు పట్టం కట్టి వాళ్ళ లాభాన్ని మాత్రమే ఆశించే పద్ధతిలో బడ్జెట్ ఉందని అన్నారు. గతంలో ఉపాధి హామీ బడ్జెట్ 89 వేల కోట్ల రూపాయలు ఉండంగా ఇప్పుడు దాన్ని తగ్గించి 60 వేలకు కుదించబడింది అంటే దాదాపు 40 శాతం బడ్జెట్ను తగ్గించి గ్రామీణ ప్రాంతంలో ఉపాధితో బ్రతికే అనేక లక్షల కోట్ల మంది నిరాశపరిచి వాళ్లకు ఉపాధి లేకుండా ఉపాధి హామీ పథకాన్ని మొత్తానికి తొలగించడానికి పన్నిన కుట్ర లాగానే ఉందని అన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వ పరిపాలన అనేది భారతదేశంలో ప్రజలకు అనుకూలంగా కాకుండా భారతదేశమంటే అదానీ అంబానీలు అనే పద్ధతిలో 139 కోట్ల ప్రజలను మర్చిపోయి చాలా గొప్పగా పరిపాలన చేస్తున్నామని డబ్బాలు పలుకుతూ సేవ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, సీపీఎం జిల్లా సీనియర్ నాయకుడు భూతం సారంగపని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చల వినోద్ కుమార్, సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ ముదుగం రాజలింగు, సీఐటీయూ జిల్లా నాయకుడు కోమటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర బడ్జెట్ పై రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ స్పందన

**హైదారాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా ఆర్థిక దిగ్బంధనం చేసినా... ఎలాంటి సహకారాన్ని అందించకున్నా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన సొంత రాబడి నుంచి గణనీయంగా ఆదాయాన్ని సమకూర్చుకుని ఆ మెరకు రూ. రెండు లక్షల 90 వేల బడ్జెట్ ను రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ రాబడి గణనీయంగా పెరిగిందని, ముఖ్యంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో రూ. 18,500 కోట్లు, ఎక్సైజ్ లో రూ. 20,000 కోట్లు, రోడ్ ట్రాన్స్ పోర్ట్ లో రూ. 7,512 కోట్లు, మైనింగ్ లో రూ. 5,917 కోట్ల రాష్ట్ర ఆదాయం సమకూరిందని వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విజన్, దూర దృష్టితో రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం అవుతోందని, ఆ మేరకు ఆదాయాన్ని సమకూర్చుకుని ముందుకు సాగుతోందని, అందుకే గత ఏడాది కన్నా ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ లో పెరుగుదల సాధ్యమైందని వినోద్ కుమార్ తెలిపారు.



## సకాలంలో పోషకాహారంతో మెరుగైన శారీరక సౌష్టవం

### 37వ వార్డు కౌన్సిలర్ డా. భోగ శ్రావణి

**జగిత్యాల ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి మేలని 37వ వార్డు కౌన్సిలర్ డా. భోగ శ్రావణి అన్నారు. సోమవారం 37వ వార్డు లోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో డా. భోగ శ్రావణి హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన కూరగాయలు ఇంటి పెరటిలోనే పండించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. తద్వార ఆరోగ్యవంతమైన, పోషక విలువలు కలిగిన ఆహారం లభించి పిల్లల్లో మెదడు చురుకుదనం పెరిగి ఆరోగ్యవంతమైన పౌర సమాజం తయారు చేసుకోగలమని తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సమతుల ఆహారం అందిస్తే వారు సరైన పోషక విలువలు కలిగి శరీరక, మానసిక ఆరోగ్య వంతులుగా తయారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వప్న, ఆర్పి హరిత, వార్డ్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందుర్తి ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పోతారవేణి మహేష్

**చిగురుమామిడి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** మండలంలోని ఇందుర్తి గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన పోతరవేణి మహేష్ ఉపాధ్యక్షుడిగా జంగా నర్సయ్య, సోమవారం ఎన్నికయ్యారు. కార్యదర్శిగా సంధవేణి మల్లేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గొర్రెల సంక్షేమం అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గొర్రెల పెంపకం దారులకు పథకాలను వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా భీర్పూరు సామి బ్రహ్మోత్సవాలు

**సాంప్రదాయ రీతిలో పార్వేట్ ఉత్సవాలు**

రామ కిష్టయ్య సంగన భట్ల...

9440595494

**ధర్మపురి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** " స్వర్ణాసన పీఠాయ దండకారణ్య వాసినే, శ్రీమద్భీర్పురీశాయ శ్రీనృసింహాయ మంగళం:" రాష్ట్రం లోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ధర్మపురి సమీపస్థ, భీర్పూర్ మండల కేంద్ర సమీప శ్రీ లక్ష్మీనర సింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఘనంగా జరుగు తున్నాయి. భీర్పూరు గ్రామ శివార్లలో పెద్దగుట్ట, చిన్నగుట్టలపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి భక్తుల పాలిటి కరుణా కటాక్ష మూర్తిగా, దుష్ట శిక్షకుడుగా, శిష్ట రక్షకుడుగా పేరెన్నికగన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఈఓ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ప్రజాప్రతినిధులు, అధికారులు వలసిన ఏర్పాట్లు చేశారు. భీర్పూర్ నృసింహుని ఉత్సవ వేడుకలలో భాగంగా, ఫిబ్రవరి 1న బుధవారం ఉదయం కలశ స్థాపన, పుణ్యాహ వాచనం, రక్షాబంధనం, పుట్టబంగారం సాయంతం 6గంటలకు గుట్టపైకి ఊరేగింపు, 2న గురువారం సాయంత్రం ధ్వజారోహణం, ఎదుర్కోళ్ళు, 7గంటలకు స్వామి వారల కల్యాణం, 3వ తేదీ శుక్రవారం సాయంత్రం 6గంటలకు అగ్ని ప్రతిష్టాపన, స్థాళిపాక హెూమము బలిహరణం, 4వ తేదీ శనివారం వసంతోత్సవం, ఉదయం 11 గంటలకు క్షీరసాగర మథనం, 5వ తేదీ ఆదివారం ఉదయం 7గంటలకు చందనోత్సవం, రాత్రి 6,7గంటలకు తెప్పోత్సవం, డోలోత్సవం ఘనంగా నిర్వహించారు. 6వ తేదీ సోమవారం ఉదయం ప్రధానంగా ప్రత్యేక ప్రాబోదిక పూజలు భక్తజన సమక్షంలో నిర్వహించారు. ఈ ప్రాంతంలో ఎక్కడా లేని విధంగా సాంప్రదాయ రీతిలో మధ్యాహ్నం 3గంటలకు పార్వేట్ ఉత్సవం నిర్వహించారు. నరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారు గుట్ట దిగి సమీప అటవీ క్షేత్రానికి వేటకు వెళ్ళడం, అక్కడ ఆటవికులైన చెంచులు స్వామి వారిని బంధించడం, ఆటవిక తెగ నాయకుని కూతురు స్వామిని చూసి మోహించడం, అడవిలో తిరుగాడే పులిని చంపిన బలశాలికే తన కూతురును ఇచ్చి వివాహం చేస్తామని పెద్ద ప్రకటించగా, పులిని స్వామి హతమార్చడం, అలా చెంచు లక్ష్మిని పాణిగ్రహణం చేయడం పార్వేట్ ఉత్సవ నేపథ్యంగా అర్చకులు తెలిపారు. ఈక్రమంలో అశ్వా రూఢుడు లైన నారసింహుడు భక్తజనం తోడు రాగా, గుట్ట దిగి అడవిలోకి వెళ్లి తిరిగి వచ్చే కార్యక్రమాన్ని అర్చకులు సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఇక 7వ తేదీ మంగళ వారం మధ్యాహ్నం 3కు వనమహోత్సవం, 8న బుధ వారం రాత్రి 7కు వేద సదస్సు, 9న గురువారం ఉదయా త్పూర్వం 4గంటలకు దోపుకథ, 10న శుక్ర వారం మధ్యాహ్నం 3గంట లకు మహా పూర్ణాహుతి, సాయం త్రం 4గంటలకు రథోత్సవం, రాత్రి 7గంటలకు నాగబలి, చక్ర తీర్థం, 11న శని వారం రాత్రి 7 గంటలకు ఏకాంతోత్సవం, 12న ఆది వారం ఉదయం 10 గంటలకు స్వపన తిరు మంజనం, పవిత్రో త్సవం, ప్రధాన కార్యక్రమా లను నిర్వహిస్తున్నారు. దేవస్థానం నిర్వహణాధికారి ఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, దేవస్థానం చైర్మన్ నేరెళ్ల సుమన్ నేతృత్వంలోని ధర్మకర్తలు, సర్పంచ్ గర్షకుర్తి శిల్ప రమేశ్, ఎంపీపీ మసర్తి రమేశ్, అర్చకులు, సిబ్బంది తగు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.



## పేరుకుపోయిన అభివృద్ధి పనులను, ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించాలి

**జనగామ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని అసంపూర్తిగా సంవత్సరాల తరబడి పేరుకుపోయి ఉన్న సుందరీకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని, వివిధ వార్డులలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ.... జనగామ పట్నంలో వివిధ వార్డులలో చెత్త, మోరీలు ఎక్కడికక్కడ పేరుకుపోయి దుర్గంధం వేజచల్లుతూ, దోమలు, పందులకు ఆవాస కేంద్రాలుగా మారి ప్రజలను ఆనారోగ్యసమస్యలకు గురిచేస్తున్నారని తెలిపారు. పట్టణ ప్రధాన రహదారుల ప్రక్కన గతంలో వేసిన ఇరుకు మోరీలు ఈమధ్య వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం త్రవ్విన కందకాలవల్ల మోరీలు కూరుకుపోవడం, నూతన ఇండ్ల నిర్మాణం, ప్రభుత్వ పథకాలలో భాగంగా భారీ వాహనాల వల్ల మోరీలు హత్తుకుపోయి ఇండ్ల వాడకంలో వచ్చేనీరు ఆ మోరీల గుండా ప్రవహించక ప్రధాన రహదారులలో చేరి పందులకు, దోమలకు నిలయాలుగా మారడం, దుర్గందం రావడం జరుగుతుందని తెలిపారు. కనీసం మున్సిపల్ శానిటేషన్ వారు పట్టించుకోకపోవడంతో ఆ ఇంటి యజమాలనే శానిటేషన్ పనులు చేసుకోవడం జరుగుతుందని, అలాంటప్పుడు పట్టణ ప్రజలు ఇంటిపనులు, నల్లా పన్నులు, అభివృద్ధి పన్నులు చెల్లించిన పన్నుల డబ్బులు ఎటుపోతున్నాయని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాలుగా కంక రతేలిన నెహ్రూ పార్క్ వద్ద నుండి మల్లన్న గుడి వైపు వెళ్లే 60 ఫీట్ల రోడ్డు అసంపూర్తి పనులవల్ల స్కూల్ పిల్లలు, స్మశాన వాటికకు వెళ్లే ప్రజలు ఆ కంకర రోడ్డు గుండా వేళ్ళడంతో కాళ్ళు మార్లపడి గాయాలు ఏర్పడి, అలాగే వాహనదారులు జారీ ప్రమాదాలబారిన పడ్డ ఘటనలున్నాయని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అట్టి పనులను సందర్శించి, పరిశీలన చేసి వెంటనే పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పట్టణ ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ పట్టణ కమిటీ సభ్యులు బోట్ల శ్రీనివాస్, బాల్నే వెంకట మల్లయ్య, పల్లెర్ల లలిత, ఎండి మైబెల్లి, మారేడి వినోద్ భాష, పాక విష్ణు కళ్యాణం, కళ్యాణ్, ఎర్ర రజిత, శనిగచెర్ల శిరీష, ముప్పట్ల జయ సత్తిని, సుకన్య పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర సర్కారుల వైఫల్యాలే కాంగ్రెస్ విజయ సోపానాలు

### డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** కేంద్ర రాష్ట్ర భాజపా బీ ఆర్ ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాలు కాంగ్రెస్ ఎన్నికల విజయ సోపానాలు కాగలవని జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ జడ్పీచైర్మన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ను ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం నుండి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... కేంద్రంలో మోడీ ప్రభుత్వం అసమర్థ పాలనను ఎండగట్టి గద్దె దించడానికి రాహులు గాంధీ గారు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రగా చలి వాన ఎండ సైతం లెక్క చేయకుండా 4 వేల కిలోమీటర్ల భారత్ జోడో యాత్ర చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యలను ప్రజల ముందు పెట్టేందుకు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రను చెయ్యడం జరుగుతుందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ధర్మపురికి యాగాలు, హెూమాలు, పూజలు, నిర్వహించి ధర్మపురి పుణ్యక్షేత్రకి 500 కోట్ల రూపాయలు ఇస్తా అని ప్రకటించారని, పెద్ద ఎత్తున యాదాద్రిని అభివృద్ధి చేసుకున్నా, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామిని నిర్లక్ష్యం చేశారన్నారు. బలమైన నాయకత్వం ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అయిన బలహీన పర్చాలన్ని నిరంతరం కొప్పుల ఈశ్వర్ ప్రయత్నం చేస్తున్నారని, ధర్మపురికి మంత్రిగా వ్యహరిస్తున్నాడా, లేదా రాష్ట్రానికి మంత్రిగా వ్యవరిస్తున్నాడా అని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తా అన్నాడు దళిత బందు ఇస్తా అన్నాడు. కానీ ఇచ్చేవి ఆసరా పెన్షన్, రైతు బంధు మాత్రమేనన్నారు. ధర్మపురిలో గోదావరి తలపున ఉన్నఇక్కడి ప్రాంతానికి నీళ్లు అందవని, ఇక్కడి నీళ్లు లిఫ్ట్ ద్వారా హరీష్ రావు హైదరాబాద్ కి సిద్దిపేట కి తీసుకెల్లుతున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని, లిఫ్ట్ కింద ఎంతో మంది రైతుల భూములను రెవెన్యూ వాళ్ళని, పోలీస్ వాళ్ళని పెట్టి రైతులను భయ బ్రాంతులకు గురి చేసి బలవంతంగా భూములను లాక్కోవడం జరుగుతున్నదన్నారు. రోళ్ల వాగు అంచనా వ్యయాన్ని పెంచినా, ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేలను, విమాన సర్వీసులను ప్రయివేటు పరం చేస్తుంది, నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచుతున్నారన్నారు. ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీసులు తీసుకొని ఈ హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దినేశ్, ఇతర మండలాల పదాది కారులు, నేతలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా పోచమ్మ జాతర, రథోత్సవం

**బుగ్గారంలో అమ్మవారి జాతరకు పోటెత్తిన జనం**

**భక్తులను ఆకట్టుకున్న డప్పుల చప్పుళ్ళు,**

**ఒగ్గు కళాకారుల విన్యాసాలు, దావతోల్ల ఆటలు**

**బుగ్గారం ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం శ్రీముత్యాల పోచమ్మ-నల్ల పోచమ్మల జాతర, రథోత్సవం అంగరంగ వైభవోపేతంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ముత్యాల పోచమ్మ - నల్ల పోచమ్మల కు నైవేద్యంగా భోనాలు సమర్పించారు. ఆలయ కమిటి చైర్మన్ దసర్తి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈజాతర మహోత్సవంలో బుగ్గారం డప్పు కళాకారుల ఆటలు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, దావతోల్ల పాటలు-ఆటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులు నిండొక్క పొద్దులతో అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వయంగా రథోత్సవంలో పాల్గొని మహిళలు, పిల్లలు సైతం రథాన్ని లాగి వారి భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటీ వారంతా జాతర విజయ వంతానికి గత కొన్ని రోజులుగా కృషి చేశారు. హమాలి సంఘం వారు ఉచిత సేవలు అందించి భక్తులకు శుచి - రుచికరమైన భోజనాలు వండి, స్వయంగా వారే వడ్డించారు. బుగ్గారం ఎస్సై తీగల అశోక్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఏఎస్సై లక్ష్మీనారాయణ తో పాటు పలువురు పోలీస్ కానిస్టేబుళ్ళు, సిబ్బంది, మహిళా పోలీసులు తగిన విధంగా బందోబస్తు నిర్వహించి, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విశేష కృషి సల్పారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి జాతరలో ఎలాంటి తొక్కిసలాట, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు చేపట్టారు. బుగ్గారం జడ్పిటిసి బాదినేని రాజేందర్, ఎంపిపి బాదినేని రాజామణి, వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచేందర్, సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణ గౌడ్, వార్డ్ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి, విడిసి కోర్ కమిటీ చైర్మన్ అయిన తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు, శివదీక్షా స్వాములు పాల్గొన్నారు.



## సొంత ఇంటి నిర్మాణానికి ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షలు ఇవ్వాలి

### బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**చిగురుమామిడి ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్ సమావేశాల్లో కేవలం సొంత ఇంటి స్థలం ఉన్న వారికి మాత్రమే ఇల్లు నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించడం సరైంది కాదని ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణం కోసం 5 లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెయంయు) రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్ ప్రవేశ పెడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ఇండ్లు లేని పేదలకు సొంత జాగ ఉన్న వారికి నియోజకవర్గంలో 2 వేల మందికి మాత్రమే ఇల్లు నిర్మాణాల కోసం 7890 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగం జరగదని, ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే బడ్జెట్ కేటాయింపులు పెంచాలని అన్నారు. లక్షలాది మంది పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీలు, ఇతర కార్మికులు సొంత ఇల్లు లేక్ అద్దె ఇంట్లో ఉంటూ ఇండ్ల కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరిగి,దరఖాస్తులు చేసుకున్న వారికి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సొంత జాగ ఉన్న వారికి 3 లక్షలు ఇస్తామని ప్రకటించడం వల్ల పేద వర్గాలకు ఒరిగేది ఏమి లేదని అన్నారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకుని అర్హత కలిగిన,ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంత జాగ ఉండాలనే ఆంక్షలు లేకుండా ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రజల శ్రేయో, సంక్షేమాలే గీటురాయిగా రాష్ట్ర ఆర్థిక బడ్జెట్

### డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

**హైదరాబాద్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** 'ప్రతి ఇంటికి సంక్షేమం – ప్రతి ముఖంలో సంతోషం' నినాదంను అక్షర సత్యం చేసిన ఆర్థిక బడ్జెట్ ఇది. సంపద అభివృద్ధితో పాటుగా ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, నైపుణ్యాల అభివృద్ధికి భారీ కేటాయింపులతో ప్రభుత్వానికున్న అంకితభావం ఈ బడ్జెట్ ద్వారా రుజువయ్యిందనిబిసి కమీషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్ రూపకల్పన, నిధుల కేటాయింపు ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు అద్దం పడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే "ఆర్థిక శాస్త్ర పితామహుడు కౌటిల్యుడికి ఉన్న రాజనీతిజ్ఞత, భవిష్యత్తు అవసరాలపై నాటి అశోకచక్రవర్తికి ఉన్న దూరదృష్టి, ఇంటిని చక్కబెట్టుకునే సగటు ఇల్లాలికి ఉండే ఇగురం" ఈ మూడింటికి మేలైన కలయికగా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. అమలులో ఉన్న అన్ని పథకాలను కొనసాగిస్తూనే, నిధులు ప్రతి యేటా హెచ్చింపుచేయడం గమనించదగింది. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయించిన నిధులు ఘనంగా ఉన్నాయి.. అభివృద్ధి అనేది కేవలం అంకెల గారడి కాదు, ప్రజల జీవన ప్రమాణాలు సామాజిక అభివృద్ధి, సంపద పంపిణీ, నూతన అవకాశాల కల్పన అని ప్రకటించిన నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ మాటలకు అనుగుణంగా అన్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, వాటికి బడ్జెట్ నిధుల కేటాయింపులతో నిజం చేస్తున్నది. ఇక్కడ స్పష్టంగా గమనించాల్సింది 45 లక్షల కేంద్ర బడ్జెట్లో ఓబీసీలకు కేటాయించింది కేవలం 2 వేల కోట్లు. అదే తెలంగాణ రాష్ట్రంలో 2,90,396కోట్ల బడ్జెట్ లో బీసీలకు 6 కోట్లు బీసీలకు కేటాయించడం గమనించదగింది. ఇది అమలులో ఉన్న అన్ని సంక్షేమ పథకాల కేటాయింపులకు సంబంధంలేనిది. ఈ ప్రభుత్వం బడ్జెట్ తయారీ ప్రక్రియ లోనూ, కేటాయింపుల్లోనూ మునుపెన్నడు లేని విధంగా సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేసింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి శరవేగంగా సాగేందుకు దోహదపడేందుకు వీలుగా ప్రాధామ్యాలను నిర్దేశించుకుంది. అదే తరహాలో కేటాయింపులు, ప్రతిపాదనలు చేయడం, ఆర్థిక క్రమశిక్షణను పాటించడం వలననే ఇంతటి ఊహించని ప్రగతిని ప్రభుత్వం సాధించగలిగిందని అన్నారు.



## బిజెపి ప్రజా యాత్ర, బైక్ ర్యాలీ

**మహాదేవపూర్ ఫిబ్రవరి 06 (ప్రజామంటలు):** మండలంలోని కాళేశ్వరం, కన్నెపల్లి బీర సాగర్ గ్రామాల మీదుగా బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ గ్రామాలలో బిజెపి జెండాలను ఆవిష్కరణ చేస్తూ బైక్ ర్యాలీ తీశారు.



కన్నపల్లి గ్రామంలో సుమారు 50 మంది యువకులు సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. సునీల్ రెడ్డి మాట్లాడుతూ .... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలకమైన కన్నపెల్లి పంప్ హౌస్ నిర్మాణం కొరకు గ్రామ రైతులు తమ విలువైన భూములను ఇచ్చారు ఎకరానికి ఐదు లక్షలు నష్టపరిహారం చెల్లించి తమ చేతులు దులుపుకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం చేపట్టడం జరిగింది ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు నిర్మించకపోవడం శోచనీయమని అన్నారు తక్షణమే త్వరితగతిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రంరెడ్డి, యాత్ర ప్రమ్ ఖ్ వెన్నంపల్లి పాపయ్య ఇతని నియోజకవర్గ ప్రబరి కటంగురి అనిల్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీపురం శ్రీమన్నారాయణ యాత్ర సహ తిరుపతి. మండల ఇంచార్జ్ ఉడుముల విజయ రెడ్డి. వివిధ మండలాల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి. సంపత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగే రంజిత్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com